తీన్మార్
విలేకరులు కావలెను
పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలుబడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్ల ను ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463


# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

teenmaardesk@gmail.com

for e-paper scan now

ములుగు | సంపుటి : 02 | సంచిక : 303 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 16 ఫిబ్రవరి 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.


## మార్చి 14 వరకు స్వీకరించనున్న పట్టభద్రుల ఓటు నమోదు దరఖాస్తులు

ఈ మేరకు వివరాలు వెళ్ళడించిన ఈసీ



2 లో..

## క్రీడా స్ఫూర్తితో యువత లక్ష్యాలు నిర్దేశించుకోవాలి


డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్



2 లో..

## డబుల్ బెడ్రూం ఇండ్ల పథకంపై కాగ్ రిపోర్ట్‌లో సంచలన విషయాలు


నిధులను దారి మళ్లించినట్లు స్పష్టం చేసిన కాగ్



2 లో..

## అయోధ్య రాముడి పేరిట నాణెలను ముద్రించిన కేంద్రం

నాణెలను విడుదల చేసిన కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్



2 లో..



# మేడారం మహాజాతరలో బెల్లం మాఫియా

## భక్తుల నమ్మకాలను నయవంచన చేస్తూ బెల్లం రీసైక్లింగ్

అక్రమమార్గంలో గుడుంబా తయారీకి తరలిస్తున్నట్లు సమాచారం

ఈ తీరు పోను పోను జాతరపై ప్రభావం చూపుతుందని భక్తుల ఆరోపణలు

2 లో..

# ప్లాస్టిక్ ఫ్రీ జాతరగా మేడారంను నిర్వహించాలి

పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ



2

## TS POLYCET

### విడుదలైన పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నోటిఫికేషన్

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 15 (తీన్మార్ న్యూస్): పదో తరగతి విద్యార్హతతో సాంకేతిక విద్య కోర్సుల్లో ప్రవేశాలకు అవకాశం కల్పించే పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నోటిఫికేషన్ విడుదలైంది. తెలంగాణ పాలిటెక్నిక్ 2024 నోటిఫికేషన్‌ను తెలంగాణ సాంకేతిక విద్యా మండలి విడుదల చేసింది. ఈ ప్రకటన ద్వారా తెలంగాణ వ్యాప్తంగా పాలిటెక్నిక్ కాలేజీల్లో నిర్వహిస్తున్న పలు కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎంట్రన్స్ పరీక్షకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. తెలంగాణ పాలీసెట్ 2024 ద్వారా పివి.నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం ద్వారా నిర్వహించే పశుసంవర్ధన - మత్స్య పరిశ్రమకు సంబంధించిన కోర్సులు, కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం అందించే ఉద్యానవన డిప్లొమా కోర్సులు, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా అందిస్తున్న వ్యవసాయ కోర్సులలో ప్రవేశాలు కల్పిస్తారు. వీటితో పాటు తెలంగాణ వ్యాప్తంగా పాలిటెక్నిక్ కాలేజీల్లో నిర్వహిస్తున్న కోర్సులు, ప్రభుత్వ, ప్రైవేట్ ఎయిడెడ్, అన్ ఎయిడెడ్

మిగతా 2 లో

## ప్రతిపక్ష ఇండియా కూటమికి మరో ఎదురుదెబ్బ

లోక్‌సభ ఎన్నికల్లో ఒంటరిగా బరిలోకి దిగనున్నట్లు ప్రకటించిన నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ



12



## గవర్నర్ కోటా ఎమ్మెల్సీల ఎన్నిక వివాదంపై హైకోర్టులో విచారణ

తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు ప్రకటించిన ధర్మాసనం

హైదరాబాద్, ఫిబ్రవరి 15 (తీన్మార్ న్యూస్): గవర్నర్ కోటా ఎమ్మెల్సీల ఎన్నిక వివాదంపై హైకోర్టులో మరోసారి విచారణ జరిగింది. పిటిషన్‌పై గురువారం ఉదయం నుంచి కోర్టులో సుదీర్ఘంగా ఇరుపక్షాల వారు తమ వాదనలు వినిపించారు. అనంతరం ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ క్రమంలో కోదండరాం, అమీర్ అలీ ఖాన్ ఎమ్మెల్సీ ఎన్నికపై స్టేటస్ కో కొనసాగనుంది. కాగా, గత ప్రభుత్వంలో నామినేటెడ్ కోటాలో బీఆర్ఎస్ నేతలు నేతలు



# మేడారం మహాజాతరలో "బెల్లం" మాఫియా



ములుగు, ఫిబ్రవరి 15 (తీన్మార్ న్యూస్): మేడారం మహాజాతరపై ఓ మాఫియా కన్నేసింది. ఈ జాతరలో బెల్లం అక్రమ దందాకు తెరతీశారు. జాతర సందర్భంగా గిరిజనేతరులు జాతరకు వచ్చి వ్యాపారులుగా అధిక ధరలకు బెల్లం విక్రయిస్తూ భక్తుల జేబులు చిల్లు పెడుతున్నారు. సమ్మక్క, సారలమ్మ తల్లులకు బంగారంగా సమర్పించిన బెల్లాన్ని కొంత మంది అప్పటికప్పుడే రీసైక్లింగ్ చేస్తూ జేబులు నింపుకుంటున్నారు. ఈ బెల్లాన్ని అక్రమమార్గంలో గుడుంబా తయారీకి తరలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. తెలంగాణ మరియు పొరుగు రాష్ట్రాల నుంచి కూడా బెల్లం వ్యాపారులు లాభార్జనే ధ్యేయంగా మేడారంలో ఈ అక్రమ దందాకు తెరతీశారనే ప్రచారం జరుగుతోంది. 10 కిలోల బెల్లంకు రూ.600 వసూలు చేస్తున్నారు. అంటే కిలోకు రూ.60కి విక్రయిస్తున్నారు. చిన్నబెల్లం ముక్కలను కిలో రూ.70కి అమ్ముతున్నారు. కిలోపై బయట మార్కెట్ కంటే జాతరలో రూ.20-రూ.30 అధికంగా వసూలు చేస్తున్నారు. అధిక ధరలతో భక్తుల నుంచి రూ.1.35 కోట్లు అదనంగా దండుకునేందుకు బెల్లం మాఫియా సిద్ధమైనట్టు తెలుస్తోంది. ఈ దందా గురించి తెలిసిన అధికారులు ధరలను నియంత్రించకుండా చోద్యం చూస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గద్దెల వద్ద భక్తులు సమర్పిస్తున్న బెల్లాన్ని బయటకు తరలిస్తున్నా.. మొక్కు బెల్లాన్ని గిరిజనేతరులు తక్కువ ధరకు కొని బెల్లం వ్యాపారులకు చేరవేస్తున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదని భక్తులు ఆరోపిస్తున్నారు. ఇందులో బాగున్న బెల్లాన్ని తిరిగి మార్కెట్లోకి పంపుతూ సొమ్ము చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. తల్లులకు మొక్కుగా పెట్టిన బెల్లాన్ని మరోసారి తీసుకెళ్లడం మహాపాపంగా భక్తులు భావిస్తారు. ఈ బెల్లం రీసైక్లింగ్ దందాను అరికట్టేందుకు స్థానిక జిల్లా ఎక్సైజ్‌శాఖ మరియు జిల్లా స్థాయి ఉన్నత అధికారులు దృష్టిసారించడంలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై అధికారులు దృష్టిపెట్టాలని, తల్లులకు సమర్పించిన మొక్కు బెల్లంను తిరిగి అమ్మడం చేయడం మహా పాపమని, భక్తుల నమ్మకాలను నయవంచన చేయొద్దని, ఇది పోను పోను జాతరపై ప్రభావం చూపుతుందని భక్తులు కోరుకుంటున్నారు.

## అయోధ్య రాముడి పేరిట నాణెలను ముద్రించిన కేంద్రం

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 15 (తీన్మార్ న్యూస్): అయోధ్య రాముడి పేరిట ముద్రించిన నాణెలను కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం విడుదల చేశారు. ఈ నాణెలపై రామ్‌లల్లా, అయోధ్య ఆలయ చిహ్నాలను ముద్రించారు. కాగా, ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా హాజరుకాగా దేశ విదేశాల నుండి ప్రముఖ రాజకీయ నాయకులు, సినీ ప్రముఖులు, వ్యాపారవేత్తలు కూడా హాజరు అయిన సంగతి తెలిసిందే. నరేంద్ర మోడీ చేతులమీదుగా ఈ మహోత్తర ఘట్టం పూర్తయింది. బాలరాముడి ప్రత్యేకంగా తయారు చేయించారు. విగ్రహానికి పాలు, నీరు, గంధం, కుంకుమ ఎన్ని పూసినప్పటికీ చెక్కు చెదరకుండా ఉండేలా తయారు చేయించారు. ఎలాంటి వాతావరణంలోనైనా ఈ విగ్రహం బలంగా ఉంటుంది.ఇక అయోధ్యలో నూతనంగా నిర్మించిన రామ మందిరం లో బాల రాముడి రూపంలో కొలువుదీరిన శ్రీరాముని దర్శించుకోవటానికి అధిక సంఖ్యలో భక్తులు తరలి వస్తున్నారు. బాలరాముడి దర్శనం కోసం పెద్ద సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయ ప్రాంగణమంతా కిక్కిరిసిపోతుంది.

## గవర్నర్ కోటా ఎమ్మెల్సీల ఎన్నిక వివాదంపై హైకోర్టులో విచారణ

మొదటి పేజీ తరువాయి

కుర్రా సత్యనారాయణ, దాసోజు శ్రవణ్‌ల ఎన్నికను గవర్నర్ తమిళిసై నిరాకరించిన విషయం తెలిసిందే. దీంతో వారు గవర్నర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించారు. కేబినెట్ ఆమోదించినప్పటికీ తమ నియామకంలో గవర్నర్ తన అధికార పరిధికి మించి వ్యవహరించారని పిటిషన్‌లో పేర్కొన్నారు. తమ ఎన్నికపై క్లారిటీ వచ్చే వరకు నామినేటెడ్ కోటా నియామకాలపై స్టే విధించాలని కోరారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు, గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ఎంపికైన కోదండరాం, అమీర్ అలీఖాన్ ఎన్నికపై కోర్టు స్టేను విధించింది. ఈ క్రమంలో హైకోర్టు ఎలాంటి తీర్పుపై వెలువరిస్తుందోనని సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## డబుల్ బెడ్రూం ఇండ్ల పథకంపై కాగ్ రిపోర్ట్ లో సంచలన విషయాలు వెల్లడి

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 15 (తీన్మార్ న్యూస్): గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నామని చెప్పిన డబుల్ బెడ్రూం ఇండ్ల పథకంపై కాగ్ రిపోర్ట్ సంచలన విషయాలు వెల్లడించింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూం నిధులను దారి మళ్లించిందని, ఈ పథకం అమలు, ఆర్థిక నిర్వహణలోనే లోపం ఉందని స్పష్టం చేసింది. పట్టణ, గ్రామీణ పేదవారికి గౌరవప్రదమైన ఇండ్లను అందించేందుకు 100 శాతం రాయితీతో కూడిన రెండు పడకల గదుల పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం 2015లో ప్రారంభించింది. అయితే ఈ పథకంలో లోటుపాట్లు ఉన్నాయని కాగ్ నివేదిక వెల్లడించింది. తీసుకున్న రుణ మొత్తాన్ని కొంత కాలం పాటు నిర్థకంగా డిపాజిట్లలో ఉంచడం, నిధులను ఇతర పథకాలకు, సంస్థలకు దారి మళ్లించినట్లు స్పష్టం చేసింది. దీంతో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పథకానికి సంబంధం లేని ఇతర రుణాలను తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ తిరిగి చెల్లించాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో జీహెచ్‌ఎంసీ మంజూరు చేసిన 1 లక్ష ఇండ్లకు గాను 48,178 మాత్రమే పూర్తయ్యాయని 6 సంవత్సరాలు గడిచినప్పటికీ (2020-21) నిర్మాణం పూర్తయిన ఇళ్లు కేవలం 48 శాతం మాత్రమే అని పేర్కొంది. పథకం కోసం లబ్దిదారులను గుర్తించడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని రిపోర్ట్ స్పష్టం చేసింది. పూర్తయిన ఇళ్లలో 96 శాతం (46,442) ఇండ్లు లబ్ధిదారులకు కేటాయించకుండా నిర్లక్ష్యం చేసిందని పేర్కొంది. నిర్మాణం పూర్తయిన ఇండ్లు ఖాళీగా ఉంచడం వల్ల ఇప్పటి వరకు ఖర్చుచేసిన రూ.3,983.68 కోట్లు వృథా అయ్యాయని తెలిపింది. దీంతో నాలుగు సంవత్సరాలు గడిచినప్పటికీ అనుకున్న విధంగా పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లను అందించే లక్ష్యం నెరవేరలేదని కాగ్ తన రిపోర్ట్ లో పేర్కొంది.

## ప్రతిపక్ష ఇండియా కూటమికి మరో ఎదురుదెబ్బ

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 15 (తీన్మార్ న్యూస్): ప్రతిపక్ష ఇండియా కూటమికి మరో ఎదురుదెబ్బ తగిలింది. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఒంటరిగా బరిలోకి దిగనున్నట్లు జమ్మూకశ్మీర్‌కు చెందిన నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ ప్రకటించింది. పార్లమెంట్ ఎన్నికల్లో ఇతర రాజకీయ పార్టీలతో పొత్తు లేకుండా నేషనల్ కాన్ఫరెన్స్ స్వతహాగా పోటీ చేస్తుందని ఆ పార్టీ అధినేత ఫారుక్ అబ్దుల్లా వెల్లడించారు. సీట్ల భాగస్వామ్యానికి సంబంధించినంతవరకు, నేషనల్ కాన్ఫరెన్స్ తన సొంత బలంతో ఎన్నికల్లో పోటీ చేస్తుందని నేను స్పష్టం చేస్తున్నా. దీని గురించి రెండు అభిప్రాయాలు లేవు. ఇకపై దీనిపై ఎలాంటి ప్రశ్నలు లేవు అని పేర్కొన్నారు. కాగా మూడుసార్లు జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రిగా పనిచేసిన ఫారుక్ అబ్దుల్లా ఇండియా కూటమిలో బలమైన పార్టీగా ఉంది. ప్రతిపక్ష కూటమి అన్ని సమావేశాలకు ఆయన హాజరయ్యారు. అయితే తన అనూహ్య నిర్ణయం వెనక కారణాలు మాత్రం అబ్దుల్లా వెల్లడించలేదు. సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలోని బీజేపీని గద్దె దించడమే లక్ష్యంగా ఏర్పడిన ప్రతిపక్ష ఇండియా కూటమి నుంచి ఒక్కో పార్టీ తప్పుకుంటున్నాయి. ఈ కూటమి ఏర్పాటుకు కీలకంగా వ్యవహరించిన జేడీయూ చీఫ్, బీహార్ సీఎం నితీశ్ కుమార్ యూటర్న్ తీసుకున్నారు. మహాకూటమి ప్రభుత్వం నుంచి తప్పుకున్న ఆయన, ఎన్డీయే మద్దతుతో తొమ్మిదోసారి బిహార్ సీఎంగా ప్రమాణం చేసి కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేశారు. మరోవైపు ఢిల్లీ, పంజాబ్‌లో ఒంటరిగా పోటీ చేస్తామని ఆప్ చీఫ్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ తెలిపారు. అలాగే టీఎంసీ అధినేత్రి, బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కూడా తమ రాష్ట్రంలో కాంగ్రెస్‌తో పొత్తు ఉండబోదని ఇప్పటికే స్పష్టం చేశారు. గత నెలలో అబ్దుల్లా ఇండియా కూటమి సీట్ల షేరింగ్ ఏర్పాట్లపై ఏకాభిప్రాయం లేకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఒక ఒప్పందానికి రావాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు. దేశాన్ని రక్షించాలంటే, ముందుగా విభేదాలను మరచిపోయి దేశం గురించి ఆలోచించాలని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా జమ్మూ కాశ్మీర్ క్రికెట్ అసోసియేషన్‌లో జరిగిన ఆర్థిక అవకతవకలకు సంబంధించి ఇటీవలే కేంద్ర దర్యాప్తు సంస్థం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అబ్దుల్లాకు సమన్లు జారీ చేసింది. అయితే వీటిని ఆయన దాటవేసారు.

## ప్లాస్టిక్ ఫ్రీ జాతరగా మేడారంను నిర్వహించాలి

ములుగు, ఫిబ్రవరి 15 (తీన్మార్ న్యూస్): పారిశుధ్య నిర్వహణ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి అనసూయ సీతక్క, పంచాయతి రాజ్ కమిషనర్ అనిత రామచంద్రన్ హాజరైయ్యారు. గురువారం మేడారంలోని హరిత హెూటల్ సమావేశం మందిరంలో ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆధ్వర్యం లో పారిశుధ్య నిర్వహణ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి అనసూయ సీతక్క, పంచాయతి రాజ్ కమిషనర్ అనిత రామచంద్రన్ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్లాస్టిక్ ఫ్రీ జాతరగా నిర్వహించా లని అధికారులకు సూచించారు. జాతర సమయం దగ్గర పడుతున్న తరుణంలో భక్తుల తాకిడి రోజురోజుకి పెరుగుతుంది కాబట్టి అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలని అన్నారు.భక్తులకు ముఖ్యంగా నిరంతరం త్రాగు నీరు అందిచలని అన్నారు. జాతరలో జాతర ముగిసిన అనంతరం కూడా ముమ్మరంగా పారిశుధ్య పనులు కొనసాగించాలని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన పంచాయతీరాజ్ కమిషనర్ మాట్లాడుతూ జాతరలో విధులు నిర్వర్తించే అధికారులు చిత్త శుద్దితో సమన్వయంతో సేవలు అందించాలని జాతరలో ముఖ్యంగా గద్దెల ప్రాంగణంలో బెల్లం కొబ్బరికాయలు శుభ్రం చేయాలని అలాగే జంపన్న వాగు సమీపంలో భక్తుల తలనీలాలు కూడా శుభ్రం చేయాలని అన్నారు. పారిశుద్ధ్య సిబ్బంది మిషనరీ యంత్రాల ద్వారా నిరంతరం విధులు నిర్వహించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ జిల్లాల నుంచి జాతర విధులుకు వచ్చే ఉద్యోగులు తప్పనిసరిగా 19 తేదీన సంబంధిత జోనల్ అధికారులకు రిపోర్ట్ చేయాలి అని అన్నారు. జాతరలో పారిశుధ్య పనులు చేయడం కోసం 10 సెక్టార్లు, 60 సబ్ సెక్టార్స్ గా విభజించడం జరిగింది అని డిపిఓ, డిఎల్పిఓల ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు జరుగుతాయని ఫీల్డ్ లో ఏమైనా సమస్యలు ఎదురైతే వెంటనే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. అదనపు కలెక్టర్ పి శ్రీజ మాట్లాడుతూ అధికారులకు కేటాయించిన జోన్ లలో విధులు నిర్వహించాలని ప్రతి జోన్ కు ఎం పి ఓ స్థాయి అధికారి నీ కేటాయించడం జరిగింది అని జాతర సమయంలో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా చూడాలని అన్నారు.

## మార్చి 14 వరకు స్వీకరించనున్న పట్టభద్రుల ఓటు నమోదు దరఖాస్తులు

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 15 (తీన్మార్ న్యూస్): త్వరలోనే ఉపఎన్నిక జరగనున్న వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉమ్మడి జిల్లాల శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గంలో ఓటు నమోదు ప్రక్రియ ఫిబ్రవరి 6వ తేదీతో ముగిసింది. అయితే ఈ ఉపఎన్నికకు సంబంధించి పలు వివరాలను వెల్లడించింది ఎన్నికల సంఘం. ఏప్రిల్ 4వ తేదీన తుది ఓటర్ల జాబితాను విడుదల చేస్తామని తెలిపింది. ఈ నెల 24న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రకటించనున్నట్లు వెల్లడించింది. ఇదే సమయంలో కొత్త దరఖాస్తులకు సంబంధించి కూడా కీలక ప్రకటన చేసింది. అర్హులైన పట్టభద్రుల నుంచి మార్చి 14వ తేదీ వరకు కూడా దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఈసీ తెలిపింది. వీటిని కూడా పరిష్కరిస్తామని పేర్కొంది. గడువు ముగిసినప్పటికీ.. కొత్త దరఖాస్తులను స్వీకరిస్తున్నామని సీఈవో వికాస్‌రాజ్ వివరించారు. కొత్తగా వచ్చే దరఖాస్తులను తుది ఓటర్ల జాబితా ప్రకటించే నాటికి పరిష్కరిస్తామన్నారు. అర్హులైన ఓటర్లు ఫాం-18ని నింపాలని సూచించారు. ఆన్ లైన్ కాకుండా ఆఫ్ లైన్ లోనూ దరఖాస్తులను పూర్తి చేయవచ్చని సూచించారు. గతంలో ఓటు హక్కు ఉన్నప్పటికీ మళ్లీ నమోదు చేసుకోవాలని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

- డిగ్రీ ఉత్తీర్ణులై 2023 నవంబరు 1వ తేదీ నాటికి మూడేళ్లు పూర్తయిన వారు ఓటు నమోదుకు అర్హులు అవుతారు.
- ఆఫ్ లైన్ లో అంటే తహసీల్దార్, ఆర్డీవో, కలెక్టరేట్ కార్యాలయాల్లో పూర్తి చేసిన దరఖాస్తులను సమర్పించవచ్చు.
- డిగ్రీ పూర్తిచేసిన వారు ప్రొవిజినల్ సర్టిఫికెట్ లేదా మార్కుల ధ్రువపత్రం, లేదా డిగ్రీ పట్టా నకలు పత్రాలు దరఖాస్తుకు జత చేయాలి. అదేవిధంగా ఒరిజినల్ పత్రాలను చూపించి నకలు పత్రాలపై అధికారి సంతకం చేయించుకోవాలి.
- ఓటరు గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు, చిరునామా ధ్రువపత్రాలు రెండు పాస్‌పోర్టు ఫొటోలు జత చేయాలి.
- న్యాయవాదులు, ఛార్టర్డ్ అకౌంటెంట్లు, ఇంజినీరింగ్ పట్టభద్రులు రిజిస్టర్ గ్రాడ్యుయేట్స్ కార్డును జత చేయాల్సి ఉంటుంది.

## పేమెంట్స్ బ్యాంక్‌పై ప్రాథమిక విచారణ ప్రారంభించిన ఎన్‌ఫోర్స్‌మెంట్




న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 15 (తీన్మార్ న్యూస్): పేమెంట్స్ బ్యాంక్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రాథమిక విచారణ ప్రారంభించింది. ఫిబ్రవరి 29 నుండి కొత్త డిపాజిట్లను స్వీకరించకుండా Paytm అనుబంధ సంస్థను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిషేధించిన కొన్ని రోజుల తర్వాత ఈ చర్య వచ్చింది. కేంద్ర ఏజెన్సీ యొక్క చర్య చెల్లింపుల బ్యాంక్‌కు తాజా ఎదురుదెబ్బ, ప్రత్యేకించి RBI సంస్థకు వ్యతిరేకంగా దాని నియంత్రణపై ఎలాంటి సమీక్షను తోసిపుచ్చింది.

## ఢిల్లీలో ఆందోళన చేపట్టిన రైతులు

### పంటలకు కనీస మద్దతు ధరపై చట్టం చేయాలని డిమాండ్

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 15 (తీన్మార్ న్యూస్): రైతుల పంటలకు కనీస మద్దతు ధరపై చట్టం చేయాలని కోరుతూ ఢిల్లీలో ఆందోళన చేపట్టిన రైతులు వెనక్కి తగ్గడం లేదు. ఈ నేపథ్యంలో నేడు కేంద్రంలో మూడో విడతలో రైతులతో చర్చలు జరుపనుంది. కాగా, చండీగఢ్‌లో సాయంత్రం ఐదు గంటలకు రైతు సంఘాల నేతలతో కేంద్రమంత్రులు అర్జున్ ముండా, పీయూష్ గోయల్, నిత్యానంద రాయ్ చర్చలు జరుపనున్నారు. మరోవైపు.. కొందరు రైతులు పంజాబ్‌లో రైళ్లను అడ్డుకుంటున్నటు తెలుస్తోంది. దీంతో, రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడినట్టు సమాచారం.

## క్రీడా స్ఫూర్తితో యువత లక్ష్యాలు నిర్దేశించుకోవాలి

బెజ్జూర్, ఫిబ్రవరి 15 (తీన్మార్ న్యూస్): యువత క్రీడా నైపుణ్యాన్ని పెంచుకుంటూ క్రీడల్లో రాణిస్తూనే అదే స్పూర్తితో జీవిత లక్ష్యాలను నిర్దేశించుకొని,ఉన్నత స్థానాలను అధిరోహించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. బెజ్జూర్ మండల పరిధిలో స్వేరోస్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ అమరవీరుల స్మారక క్రికెట్ టోర్నమెంట్ ను గురువారం ప్రారంభించి అనంతరం ఆయన మాట్లాడుతూ యువత విద్యతో పాటు క్రీడల్లో రాణిస్తే శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారన్నారు. అధిపత్య పాలకులకు ప్రజల హక్కులు కాలరాస్తున్నరని విమర్శించిన ఆయన ఇక్కడి ప్రజల ఓట్ల మీద ఉన్న శ్రద్ధ ప్రజలకు సౌకర్యాలు కల్పించడంలో లేదన్నారు.గత ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన గ్రామీణ క్రీడా ప్రాంగణాలు నిరుపయోగంగా ఉన్నాయన్నారు. గ్రామీణ క్రీడాకారుల కొరకు అన్ని వసతులతో కూడిన క్రీడా మైదానాలు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో క్రీడల్లో రాణించాలంటే ప్రభుత్వం ప్రతి మండల కేంద్రంలో క్రీడా మైదానాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.క్రీడలు స్నేహాభావని పెంపొందించి,శారీరక మానసిక ఆరోగ్యానికి అవసరమని అన్నారు. స్థానిక యువతతో కాసేపు క్రికెట్ ఆడి వారిలో క్రీడా స్పూర్తిని అలవర్చుకొని జీవితంలో ఎదగాలని ఆకాంక్షించారు. విజేతలకు మొదటి బహుమతి రూ.20 వేలు, ద్వితీయ బహుమతి రూ.10 వేలతో పాటు మెమెంటోలు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శులు సిడెం గణపతి, దుర్గం ప్రవీణ్, బెజ్జూర్ ఎంపీటీసీ పర్వీన్ సుల్తానా, సిద్దాపూర్ సర్పంచ్ పి.రవి పార్టీ నాయకులు జాడి శ్యామ్ రావు,రాం ప్రసాద్, ఖ్వాజా బాయి,విజయ నిర్మల,సిడెం జ్యోతి, దుర్గం వెంకటేష్, తెలంగాణ జావిద్ తదితరులు పాల్గొన్నారు.

## విడుదలైన పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నోటిఫికేషన్

మొదటి పేజీ తరువాయి

పాలిటెక్నిక్ విద్యా సంస్థలు, ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీల్లో నిర్వహిస్తున్న పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం పాలీసెట్ 2024 నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు ప్రకటించారు. పాలీసెట్ 2024 ద్వారా ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్, టెక్నాలజీ కోర్సుల్లో డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కల్పిస్తారు. పాలిటెక్నిక్ ఉమ్మడి ప్రశేశ పరీక్ష - పాలీసెట్ 2024 ద్వారా విద్యార్థులకు అడ్మిషన్లు కల్పిస్తారు. పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌కు హాజరయ్యేందుకు తెలంగాణ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ గుర్తింపు పొందిన ఎస్సెస్సీ, తత్సమాన పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులు, 2024లో హాజరవుతున్న విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. పాలిసెట్ 2024 ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ ప్రారంభం కానుంది. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.250 ఫీజుగా నిర్ణయించారు. ఇతర క్యాటగిరీల విద్యార్థులకు రూ.500 ఫీజుతో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ఫీజుతో దరఖాస్తులు స్వీకరిస్తారు. తెలంగాణ పాలిటెక్నిక్ ఎంట్రన్స్ దరఖాస్తులు సమర్పించడానికి ఏప్రిల్ 22 చివరి తేదీగా నిర్ణయించారు. రూ.100 ఆలస్య సుముతో ఏప్రిల్ 24వ తేదీ వరకు దరఖాస్తులు అనుమతిస్తారు. రూ.300 తత్కాల్ రుసుముతో ఏప్రిల్ 26వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. 2024 మే 17వ తేదీన పాలిసెట్ 2024 పరీక్ష నిర్వహించనున్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# నరేంద్ర మోడీ దశాబ్ది పాలన

మనం బుర్రను పక్కన పెట్టి చెవులప్పగిస్తే ఎదుటివారు రాజస్థాన్‌లో సముద్రం, హిమాలయాల్లో భరించలేని వేడి, ఎండిపోయిన బంగాళాఖాతం అంటూ ఎన్ని కబుర్లు అయినా చెబుతారు. ఈ మధ్యనే ప్రపంచ ఆర్థిక వేదిక మీద 34 ముప్పుల్లో తప్పుడు సమాచారంలో భారత్ మొదటి స్థానంలో ఉందని ప్రపంచ వ్యాప్తంగా 1,490 వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను సర్వేచేసినపుడు వెల్లడైన నిష్ఠూర సత్యం. విశ్వగురువుగా నరేంద్ర మోడీకి ప్రపంచం నీరాజనాలు అర్పిస్తున్నదని చెబుతున్నవారు దీని గురించి ఏం చెబుతారో తెలియదు. అలాంటి ముప్పులో భాగమే ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఆర్థిక పరిస్థితి మీద విడుదల చేసిన శ్వేతపత్రంలోని అంశాలు. పదేండ్ల క్రితం తాము అధికారంలోకి వచ్చినపుడు దేశం సంక్షోభ స్థితిలో ఉందని, దాని గురించి చెబితే పెట్టుబడులు పెట్టేవారు ప్రతికూలంగా ఆలోచిస్తారని, అందుకే అప్పుడే శ్వేత పత్రం ప్రకటించకుండా ఇపుడు పరిస్థితి బాగుపడినందున విడుదల చేస్తున్నట్లు మొదటి పేరాలోనే జనాన్ని తప్పుదారి పట్టించారు. నిజంగా ఇప్పుడు పరిస్థితి బాగుపడిందా, దాని అర్థం ఏమిటి ? ఏటా రెండు కోట్ల ఉపాధిని పెంచుతామని 2014లో చెప్పారు. వాస్తవ పరిస్థితి ఏమిటి? బిజెపి అధికారానికి రాక ముందు ఉన్న సమాచారం ప్రకారం 2012లో నిరుద్యోగం 2.1 శాతం. అది 2018లో నేషనల్ సర్వే సంస్థ సమాచారం ప్రకారం 6.1 శాతానికి చేరింది. దేశ కార్మికశక్తి సర్వేల ప్రకారం అంతకు ముందు 45 సంవత్సరాలతో పోలిస్తే అది అధికం. 1524 సంవత్సరాల యువతలో నిరుద్యోగం ఎంత అన్నది ప్రధానంగా చూడాలి. స్టాటిస్టా సంస్థ విశ్లేషణ ప్రకారం 2014లో మోడీ అధికారానికి వచ్చినపుడు 22.4% మందికి ఉపాధి లేదు. తరువాత 2022లో 23.22 శాతం, తొమ్మిది సంవత్సరాల సగటు 24.74% ఉంది. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలను కల్పించి ఉంటే ఈ పెరుగుదల ఎలా సంభవించింది? మాక్రోట్రెండ్స్ సమాచారం ప్రకారం 1524 ఏండ్ల వయస్సులోని యువత కార్మిక శక్తిలో 2014లో 31.64% ఉండగా, మోడీ ఏలుబడిలో 2022లో 28.04 శాతానికి తగ్గింది. విద్య పెరిగిన కొద్దీ యువతలో నిరుద్యోగ శాతం కూడా పెరుగుతున్నదనే అంశాన్ని ఎందుకు మూసిపెడుతున్నట్లు ? నరేంద్ర మోడీ గొప్పగా చెప్పుకొనే నైపుణ్యం తీరు ఎలా ఉంది. 2021 భారత నైపుణ్య నివేదిక ప్రకారం దాదాపు సగం మంది డిగ్రీ కలిగిన వారు నిరుద్యోగులు. ప్రైవేటు కాలేజీలు పెరిగినందున నైపుణ్యాలు లేని పట్టాదారులు తామర తంపరగా పెరిగారన్నది మింగుడుపడ ని వాస్తవం. అందుకే ప్రభుత్వం 2015లో జాతీయ నైపుణ్య విధానాన్ని ప్రకటించింది. కార్మిక శక్తిలో 40 కోట్ల మందికి 2022 నాటికి నైపుణ్యాలను పెంచుతామని చెప్పారు. జరిగిందేమిటి? 2012లో కార్మికశక్తిలో వృత్తి విద్యావంతులు లేదా శిక్షణ పొందిన వారు 2.3% కాగా, మోడీ శిక్షణ తరువాత 2.4 శాతానికి మాత్రమే పెరిగారు. కేంద్ర ప్రభుత్వం వెల్లడించిన సమాచారం ప్రకారం పిఎంకెవివై (నైపుణ్య శిక్షణ) మూడు రకాలుగా శిక్షణ పొందిన వారు 18, 45, 4 లక్షల మంది చొప్పున ఉన్నారు. వారిలో 14, 43, 7 శాతాల చొప్పున ఉపాధి పొందినట్లు పేర్కొన్నారు. ఈ శిక్షణ తీరుతెన్నుల గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది. సాంకేతిక విద్య అభ్యసించిన ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ పూర్తి చేసిన వారిలో నిరుద్యోగం గత పది సంవత్సరాల్లో రెట్టింపైంది. మన దేశంలో 2030 వరకు ఉపాధిని కోరుకొనే వారి సంఖ్య ఏటేటా గణనీయంగా పెరగనుందని వర్తమాన ధోరణి వెల్లడిస్తోంది. అంటే నిరుద్యోగమూ పెరగనుంది. కార్మికశక్తిలో మొత్తంగా, ప్రత్యేకించి మహిళల శాతం పెరగటం లేదన్నది అందరికీ తెలిసిందే. ఎందుకు అన్నది సమస్య. అధికారానికి వచ్చిన తొలి రోజుల్లో విదేశాలు తిరిగి పెద్ద మొత్తంలో విదేశీ పెట్టుబడులు తెచ్చినట్లు నరేంద్ర మోడీ చెప్పారు. పది సంవత్సరాల తరువాత జనానికి అందినవాటి ఫలితాలేమిటో చెప్పరు. తమ వికసిత భారత్ నినాదంతో త్వరలో చైనా, అమెరికాలను మించిపోతామని చెబుతున్నారు. ఎంతగా చెట్టపట్టాలేసుకొని తిరుగుతున్నప్పటికీ మన దేశంలో పెట్టుబడి వాతావరణం వ్యాపారం చేసేందుకు పెద్ద సవాలుగా ఉందని 2022 నివేదికలో అమెరికా చెప్పింది. రక్షణాత్మక చర్యలు, భారతీయ ప్రమాణాల నుంచి అంతర్జాతీయ స్థాయికి చేరలేకపోవటం వంటి కారణాలను దానిలో పేర్కొన్నారు. అంతేకాదు ప్రపంచ ఆర్థిక స్వేచ్ఛ సూచిక 2023 నివేదిక ప్రకారం 131వ స్థానంలో మన దేశం ఉంది. ఆసియా పసిఫిక్ ప్రాంతంలోని 39 దేశాల్లో 27 వదిగా ఉంది. దేశ ప్రతిష్ఠను, పలుకుబడిని పెంచానని, భారీ మొత్తంలో పెట్టుబడులను ఆకర్షిస్తున్నట్లు చెప్పుకోవటమే తప్ప కనిపించటం లేదు. విదేశీ పెట్టుబడుల ఆకర్షణలో 2022లో తొలి పది దేశాల్లో మనం పదవ స్థానంలో ఉన్నాం. మొదటి స్థానంలో ఉన్న అమెరికాకు 388, రెండవదిగా ఉన్న చైనాకు 180 బిలియన్ డాలర్లు వస్తే మన దేశానికి వచ్చింది 50 బి. డాలర్లు. విదేశీ పెట్టుబడుల సంగతి అలా ఉంటే చైనా జిడిపిలో 50 శాతం పెట్టుబడులు పెడుతుంటే మన దేశంలో 30 శాతమే ఉంది. చైనా ఉత్పాదక రంగం జిడిపికి 30% సమకూర్చుతుంటే మన దగ్గర 20 శాతమే ఉంది. మా పాలనలో ఎలా వేశామో చూడండి అని బిజెపి అడ్డుసవాళ్లు విసురుతుంది. మౌలిక సదుపాయాలకు గాను 2013 14లో జిడిపిలో 1.7% ఉన్న మొత్తాన్ని 2022 23లో 2.9 శాతానికి పెంచాం చూడండి అని చెబుతారు. పదేండ్ల సగటు 1.93 శాతం. ఇక్కడ సమస్య పెట్టుబడి వ్యయాన్ని పెంచాల్సిందే అది అవసరాలకు తగినట్లుగా ఉండాలి. పారిశ్రామిక ఉత్పత్తి లేకుండా ఎన్ని రోడ్లు, రైలు మార్గాలు వేసినా, ఓడరేవులను అభివృద్ధి చేసినా ప్రయోజనం ఏముంటుంది. పెట్రోలు, డీజిలుమీద విపరీతంగా సెస్‌లను పెంచారు. ఎందుకు అంటే దేశ రక్షణకు డబ్బు ఎక్కడ నుంచి తేవాలనే మనోభావాన్ని ముందుకు తెచ్చారు. ఇది నిజమా? కేంద్ర ప్రభుత్వ 202223 ఆర్థిక సర్వే 60వ పేజీలో ఇచ్చిన సమాచారం ప్రకారం 2013 14లో జిడిపిలో 1.1% కేటాయిస్తే 2022 23లో 0.9 శాతంగా ప్రతిపాదించారు. పదేండ్ల సగటు 1.04%. ఈ కాలంలో చేసిన అప్పులు 4.5 నుంచి 6.4 శాతానికి చేరాయి. పదేండ్ల సగటు 4.99%. దీనికి అనుగుణంగానే వడ్డీ చెల్లింపులు 3.3 నుంచి 3.6 శాతానికి పెరిగాయి. అచ్చేదిన్ గురించి కబుర్లు చెప్పిన పెద్దలు సబ్సిడీ మొత్తాన్ని 2.3 నుంచి 1.2 శాతానికి దిగ్గోశారు. పదేండ్ల సగటు 1.74%. ముందే చెప్పినట్లుగా అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల ఖర్చు పెరగాలి.

# బాలికలతో వెట్టి చాకిరి...హాస్టల్ లో దారుణం

- బాలికలను సొంత బిడ్డలా చూడాల్సిన వారే చాకిరి పనులు
- కస్తూర్బా హాస్టల్ ఎస్ఓ రేణుక ను సస్పెండ్ చేయాలి
- ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చిన చర్యలు శున్యం
- బయటకు చెప్పలేక ఇబ్బందిపడుతున్న తల్లిదండ్రులు
- పేద పిల్లలుండే హాస్టలను పూర్తిగా గాలికి
- కొరవడిన అధికారుల పర్యవేక్షణ
- ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి






దేవరకద్ర ప్రతినిధి, ఫిబ్రవరి 15(తీన్మార్ న్యూస్): చదువుకునే స్థోమత లేక ఎందరో విద్యార్థులు కుటుంబ పోషణ కోసం చిన్నా చితకా పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. మరికొందరు తల్లిదండ్రులు ఎలాగోలా తమ పిల్లల్ని విద్యావంతులుగా చేయాలనే తాపత్రయంతో వారిని ప్రభుత్వం నడుపుతున్న హాస్టల్ లో చేర్చి చదివిస్తున్నారు. అయితే హాస్టల్లో విద్యార్థులను సొంత బిడ్డలా చూడాల్సిన వనపర్తి జిల్లా మదనాపురం మండలం కస్తూర్బా హాస్టల్ ఎస్ఓ రేణుక వారితో వెట్టి చాకిరి చేయిస్తూ వారి బాల్యాన్ని హరిస్తున్నారు. బాలికలను వెట్టిచాకిరిగా చపాతీలు చేయించడం మరియు ఇతర అనేక పనులు చేయిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉడకని అన్నం నీళ్ల చారు చదువుకోడానికి పంపిస్తే పనులు మోపిస్తూ, చేపిస్తున్నారు. ఇంటి దగ్గర ఉంచి చదివించే స్థోమత లేక తమ పిల్లలను హాస్టల్లో ఉంచితే వారితో ఇంతపని చేయిస్తారా అని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చిన్నపిల్లలు అని చూడకుండా వారిని పని పిల్లలుగా మార్చిన సంబంధిత అధికారి ఎస్ఓ రేణుక పై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నారు. కేవలం బాలికలతో పనులు చేయించడంపై విద్యార్థి సంఘాలు భగ్గు మంటున్నాయి.

## కొరవడిన అధికారుల పర్యవేక్షణ

**- అధికారుల నిర్లక్ష్యంతో విద్యార్థులు అవస్థలు**
**- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి**

బడుగు,బలహీన వర్గాల విద్యార్థులకు పౌష్టికాహారంతో పాటు మంచి విద్య నందించి వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసిందని కొరవడిన జిల్లా ఉన్నత అధికారుల నిర్లక్ష్యంతో పర్యవేక్షణ కరువైందని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మొగలి కోరారు. కుటుంబానికి దూరంగా ఎక్కడో దూరంగా హాస్టళ్లలో ఉండి చదువుకుంటున్న విద్యార్థులను సొంత బిడ్డలా చూడాల్సిన అధికారులు, ఉపాధ్యాయులు వారితో వెట్టి చాకిరి చేయిస్తూ ఇబ్బందుల గురి చేస్తున్నారని ఆరోపించారు. విద్యార్థులను ఉపాధ్యాయులు పని మనుషులుగా మార్చేశారని అన్నారు. హాస్టల్‌లో చేయరాని, చేయకూడని ఎన్నో పనులను విద్యార్థుల చేత చేయిస్తున్నారని తెలిపారు. పేద పిల్లలుండే హాస్టలను పూర్తిగా గాలికి వదిలేసి వారి జీవితాలను చీకట్లోకి నెట్టారని అన్నారు. చదువుకోడానికి వచ్చిన విద్యార్థులచేత పనులు చేయించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం ఓ పక్క గురుకుల పాఠశాలకు అన్ని రకాల వసతులు కల్పిస్తున్నామని చెబుతున్న ఇక్కడున్నా అధికారుల నిర్లక్ష్యంగా విద్యార్థులు అవస్థలు పడుతున్నారని వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విద్యార్థులతో వెట్టిచాకిరి చేయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, స్థానికులు కోరుతున్నారు. గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయని కోరారు. కూరలు సరిపోవడం లేదని, నీళ్లచారు. మెనూ ప్రకారం భోజనం, ప్రతి రోజు ఫిల్టర్ వాటర్ అందించాలని, విద్యార్థులకు సరిపోయేంత కూర వండాలని, చారు బాగుండాలని సూచించారు. మెనూ ప్రకారం సరైన భోజనం అందించకుండానే అన్నీ మంచిగానే పెడుతున్నట్టుగా విద్యార్థులను బెదిరించి, వారితో అంతా బాగానే ఉందని చెప్పిస్తున్నారంటున్నారు. సరైన ఆహారం ఇవ్వకపోయినా విషయం బయటకు పొక్కకుండా జాగ్రత్త పడుతున్నట్లు తెలుస్తోందని అన్నారు.



# అట్టహాసంగా అభి 'నవ' భాస్కర్ జన్మదిన వేడుకలు

**- మోడీ హే ఫ్యూచర్ మోడీ నే ఫ్యూచర్ మోడీతోనే మన ఫ్యూచర్ అంటూ...**
**- అభినవ్ భాస్కర్ కీలక వ్యాఖ్యలు**

హనుమకొండ, ఫిబ్రవరి 15(తీన్మార్ న్యూస్): బిజెపిలో చేరిన యువ నాయకుడు 60వ డివిజన్ కార్పొరేటర్ డా. దాస్యం అభినవ్ భాస్కర్ జన్మదిన వేడుకల్లో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ పాల్గొన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరుస్తూ ఇటీవల బీజేపీలో చేరిన స్వర్గీయ మాజీ మంత్రి, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత దాస్యం ప్రణయ్ భాస్కర్ తనయుడు యువనేత కార్పొరేటర్ డా. దాస్యం అభినవ్ భాస్కర్ జన్మదినం సందర్భంగా తన అభిమానులు, బిజెపి యువత తొలిసారి ఓరుగల్లు నగరంలో బైక్ ర్యాలీనీ ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీలో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు బిజెపి ప్రముఖులైన ధర్మపురి అర్వింద్ మరియు బిజెపి జిల్లా, రాష్ట్ర ప్రముఖులు, కార్పొరేటర్లు, యువత, అభినవ్ యువ అభిమానులు 500 ద్విచక్ర వాహనాలు, 100 కార్లతో మడికొండలోని ఈనాడు కార్యాలయం నుండి కాజీపేట, అదాలత్, హనుమకొండ చౌరస్తా, ములుగురోడ్డు,





మున్సిపాలిటీ, హంటర్ రోడ్డు మీదుగా కోడం ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీని నిర్వహించి ఫంక్షన్ హాల్లో ఘనంగా అభినవ్ భాస్కర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బంజారాల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి సందర్భంగా ప్రత్యేకంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎంపీ ధర్మపురి అర్వింద్ మాట్లాడుతూ యువ కెరటం అభినవ్ భాస్కర్ కు అఖండ కాషాయ దళం పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ట్రైసిటీస్ కాజీపేట- హనుమకొండ- వరంగల్ నగరాలతో తెలంగాణలో రెండో అతిపెద్ద నగరం మన ఓరుగల్లు కానీ అభివృద్ధిలో మాత్రం ఇదోక వెనుకబడిన ప్రాంతం, తెలంగాణ వచ్చినంక కెసిఆర్ కుటుంబమే అన్ని రంగాల్లో వృద్ధి చెందిందింది కానీ మన నగరాలు అభివృద్ధిలో అక్కడే ఆగిపోయినయ్, కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిండు కానీ మేడిగడ్డ పర్రెలు వాసింది. ఆ పర్రెలను కాంగ్రెసోళ్లు ఎట్లా పెద్దగా చేద్దామా అని చూస్తుండ్రు, 10 ఏండ్లు పాలించిన కెసిఆర్ కు, కొత్తగా ఆరు అబద్దాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెసుకు కూడా తెలంగాణ అభివృద్ధి పట్టదు, తెలంగాణ వస్తే మన వరంగల్లుకు ఎయిర్పోర్ట్ రావాలే కానీ, ఆంధ్రాలో కొత్తగా 07 ఎయిర్పోర్టులు వచ్చినాయి. అభినవ్ ను ఉద్దేశించి మాట్లాడుతూ మొన్ననే మోడీ నాయకత్వంలో పనిచేసేందుకు ముందుకు వచ్చి బిజెపిలో చేరిన విద్యావేత్త, నవనాయకుడు తన తండ్రికి తగ్గ తనయుడు అభినవ్ భాస్కర్ ను దీవించాలని బిజెపి నుండి చాలా మంది సీనియర్లు వచ్చిండ్రు, మెరికల్లాంటి యువసైన్యం నీ వెంట ఉంది. ఆ యువశక్తితో పార్టీని ఈ చారిత్రాత్మక నగరంలో మరింత బలోపేతం చేసి ఎవరికి అందనంత స్థాయికి బీజేపీ పెంచే విధంగా పనిచేయాలని ఆయన సూచించారు. సేవాలాల్ మహారాజ్ జన్మదినాన్నే మీరు జన్మించారు కనుక ఆయనలాగా అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ జై భారత్ నినాదంతో అర్వింద్ ముగించారు. అనంతరం అభినవ్ భాస్కర్ మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాల్లో చాలా బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికీ చాలా దూరం నుండి నన్ను ఆశీర్వదించేందుకు అర్వింద్ అన్న రావడం చాలా ఆనందమని ఆయన అన్నారు. బిజెపి దళంలో చేరిన నన్ను తమ బిడ్డలా భావించి ఆశీర్వదించేందుకు విచ్చేసిన సీనియర్ నాయకులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇవాళ ఇక్కడ ఉన్నది ఒక 1000 మంది మాత్రమే కాదు. 1000 కుటుంబాలు లక్ష మందిని ప్రభావితం చేసే కాషాయ సైనికులు నా వెన్నంటి ఉన్నారు. వారు బిజెపి బలోపేతం కోసం కష్టపడుతారు. మొన్న జరిగిన ఢిల్లీ ప్రెస్ మీట్ లో ఒక మహానాయకుడు ప్రణయన్న బిడ్డగా నన్ను అర్వింద్ అన్న లోకానికి పరిచయం చేస్తే మా బాబాయి తనకు ఎక్కడ ఇబ్బందిగా మారుతాననే అభద్రత భావంతో అణచాలనే కుట్ర మాత్రమే చేసిండు. ఇవాళ బిజెపి పక్షాన యువత ఎందుకు నిలుస్తుందో ఉదాహరణలతో చెప్తూ మొన్న ఢిల్లీలో పార్టీలో చేరేందుకు వెళ్తే ప్రముఖులు బి.ఎల్ సంతోష్ 15 నిమిషాల సమయం కేటాయించి బీజేపీలో యువతకు ఉండే ప్రాముఖ్యతను అర్థం అయ్యేట్లు చేశారు. అంతే కాకుండా తరుణ్ చుగ్ తనను కలిసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి తమ ఆచారానికి అడ్డంపట్టే చాలువాను తనకు కప్పేందుకు వస్తె ఆయన ఆ క్షణం ఆ శాలువను నాకు కప్పి ఓరుగల్లు నుండి ఒక యువ కార్పోరేటర్ మన పార్టీలో చేరుందుకు వచ్చిండు స్వాగతం అంటూ నాకు ఆ శాలువాను కప్పి సన్మానించి పార్టీలో యువత ప్రాధాన్యతను చెప్పకనే చెప్పిండు. కాబట్టి ఈ వేదికపై నుండి పోయిన సంవత్సరం ఒక నినాదం ఇచ్చాను. అదేంటంటే మనమే ఫ్యూచర్ మనదే ఫ్యూచర్ అని కానీ ఈ సారి దాన్ని సరి చేస్తూ మోడీ హే ఫ్యూచర్ మోడీ నే ఫ్యూచర్ మోడీతోనే మన ఫ్యూచర్ అంటూ నినదిస్తూ ఆయన తన ప్రసంగాన్ని ముగించారు. సమావేశంలో చాలా మంది కార్పొరేటర్లు, సీనియర్లు తమ పార్టీలోకి అభినవ్ ను ఘనంగా ఆహ్వానిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు చెప్పేందుకు వచ్చిన యువ సైన్యానికి, బిజెపి కుటుంబానికి, దాస్యం కుటుంబ అభిమానులకు ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు సీనియర్ నాయకులు మార్తినేని ధర్మారావు, మాజీ మేయర్ రాజేశ్వర్ రావు, గుండెటి విజయ రామరావు, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, పెసరు విజయ్ చంద్ రెడ్డి, డా.కాళిప్రసాద్, కార్పొరేటర్లు చాడ స్వాతి శ్రీనివాస్ రెడ్డి, శివ కుమార్, రావుల కోమల కిషన్, జలగం అనిత రంజిత్, బైరి శ్రావణ్, బీజేపీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల కిరణ్, సిద్దం నరేష్, యువత, బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# వేణుగోపాల స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలి

**- ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి**

పెబ్బేరు, ఫిబ్రవరి 15(తీన్మార్ న్యూస్): పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో గల కిష్టారెడ్డి పేటలోని శ్రీ వేణు గోపాల స్వామి ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు స్వామి వారిని పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డిని శాలువ, జ్ఞాపికతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని అన్నారు. పట్టణంలో భక్తి ఆధ్యాత్మికత వివిధ భక్తి కళారూపాలు, తమ మనస్సుకు ఎంతో



ఆహ్లాదాన్ని ఎంతో భక్తితత్వాన్ని కలిగించాయని అన్నారు. పురాతన ఆలయాలలో ఒకటి అయినటువంటి వేణుగోపాల స్వామిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. గుడిలో దొంగతనాలకు తావు లేకుండా చూసుకోవాలని, భద్రతా దృష్ట్యా సీసీ కెమెరాలను అమర్చుకోవాలని, గ్రామంలో ఎవరన్నా అనుమానాస్పదంగా కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అలయ కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# సకల కళల ఖజానా పినాకిల్




నేరేడుచర్ల, ఫిబ్రవరి 15(తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా, నేరేడుచర్ల పట్టణం పినాకిల్ పాఠశాలలో వేలాది సంవత్సరాల చరిత్ర సాంస్కృతిక వైవిధ్యాన్ని, చారిత్రక వారసత్వాన్ని, సర్వ సంస్కృతుల నేల ఇండియా అని,మత సహానాన్ని భవిష్యత్ తరాలకు తెలియజేయటం కోసం గురువారం "సంస్కృతి" పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృత్యం, సంగీతం వేష ధారణ, తమ కళలు, మాండలికాల ద్వారా చరిత్ర, సంస్కృతిని తెలియజేశారు. ఈ సందర్భంగా పినాకిల్ విద్యాసంస్థ అధినేత మదార్ మాట్లాడుతూ నేటి కాలంలో చాలామంది చరిత్ర సంస్కృతి గత కాలపు అవశేషాలుగా చూస్తున్నారు అని, అవి మన నుండి వేరుగా పరిగణిస్తున్నారని అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో ఇవన్నీ కనుమరుగవుతున్నాయి అని, మన ముందున్న తరం వారి పునాదులపై నిర్మించబడ్డాయని మరిచిపోకూడదనే ఉద్దేశంతో, మన స్వంత విలువలు, నైతికత ను మెచ్చుకుంటూ, సంస్కృతి వారసత్వాన్ని సంరక్షించడం ప్రజలు, చరిత్ర వారి జీవితాలలో ప్రాముఖ్యత ను నేటి తరాలకు అనుసంధానించడం కోసం, ఆ మూలాలు సజీవంగా ఉంచడం కోసం ఈ కార్యక్రమం రూపకల్పన జరిగింది అని, అలాగే గతం భవిష్యత్ కు పునాది అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పినాకిల్ విద్యాసంస్థ అధినేత మదార్ పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు, ప్రియమైన తల్లిదండ్రులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా తిమ్మాపురం మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



## - కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట, ఫిబ్రవరి 15(తీన్మార్ న్యూస్): రామన్నపేట మండలం వెల్లంకి, సర్నెనిగూడెం ఎంపీటీసీ, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు తిమ్మాపురం మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు తన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ప్రజా ప్రతినిదులు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు కి సన్మానం




నేరేడుచర్ల, ఫిబ్రవరి 15(తీన్మార్ న్యూస్): చైర్మన్ వైస్, చైర్మన్ కౌన్సిలర్లు మున్సిపల్, సిబ్బంది ని సన్మానిస్తున్న, సిపిఐ బృందం చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, వైస్ చైర్మన్ అలక సరిత, కె.చిన్న వెంకటరెడ్డి, జితేందర్ రెడ్డి, నాగయ్య, కొనదగుండ్ల సరిత, భానోత్ లలిత, వేమూరి నాగమణి, కుంకు సులోచన, ఎస్కే.భాష, షేక్. షహనజ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు, నేరేడుచర్ల మండల సిపిఐ కార్యదర్శి యల్ల బోయిన సింహాద్రి, పాలక వీడు మండల సిపిఐ కార్యదర్శి ముళ్ళ జానయ్య, నేరేడుచర్ల పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ.లక్ష్మి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం మరింత అభివృద్ధి

రామన్నపేట, ఫిబ్రవరి 15(తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో నడుస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం నాడు ఆయన రామన్నపేట పట్టణంలో 20 లక్షలు, సిరిపురం గ్రామంలో 10 లక్షలు, వెల్లంకి గ్రామంలో 20 లక్షల రూపాయల సీసీ రోడ్డు పనులకు సంబంధించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణాల, గ్రామాల రూపురేఖలను మార్చి ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులను తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. ప్రజా సంక్షేమం విషయంలో ప్రభుత్వం రాజీపడే ప్రసక్తి లేదన్నారు. నకిరేకల్ నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తున్నామని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పాలనలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పున్న లక్ష్మి జగన్మోహన్, ఎంపీటీసీలు తిమ్మాపురం మహేందర్ రెడ్డి, ఎండి రేహాన్, ఎర్రోళ్ల లక్ష్మమ్మ, మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, జిల్లా నాయకులు గంగుల వెంకట



రాజిరెడ్డి, గుత్తా నర్సింహా రెడ్డి, పున్న రమేష్, జెల్లా వెంకటేశం, గోదాసు పృథ్వీరాజ్, తాటీపాముల శేఖర్, కనుతాల భాస్కర్ రెడ్డి, ఆయిటిపాముల పెద్దులు, రామిని రమేష్, ఎండి జమీరుద్దిన్, ఎడ్ల సురేందర్ రెడ్డి, నకిరేకంటి రవీందర్, ఎండి అక్రమ్, సాల్వేర్ లింగం, నోముల ప్రవీణ్, కొంగరి భాస్కర్, గుంటోజి మధు, ఎన్ మధు, పరమేశ్, తదితరులు పాల్గొన్నారు.



# మద్యం వేలానికి టెండర్లు వేసిన జాతర నిర్వాహకులు

## - ఖరీదుగా మారిన చిన్న మేడారం జాతర
## - అడుగడుగునా భక్తుల నిలువు దోపిడీకి టెండర్లు వేసిన నిర్వాహకులు
## - సంబంధిత శాఖల నిర్లక్ష్యం హస్తంతో కార్యకలాపాలు



రాజాపేట, ఫిబ్రవరి 15(తీన్మార్ న్యూస్): రాజపేట మండలం చిన్న మేడారం జాతర నిర్వాహకులు అధికారుల అండదండలతో అక్రమ ధనార్జనకు, భక్తుల నిలువు దోపిడీకి టెండర్లు పూర్తి చేశారు. ఏకంగా ఎక్సైజ్ పోలీసు శాఖల అధికారుల కళ్ళు కప్పి బెల్ట్ షాపులకు ఇండర్ వేశారు. అందుకోసం ఓ వ్యక్తికి 45 వేల రూపాయలకు టెండర్ ఖరారు చేసి డబ్బులు వసూలు చేశారు. టెండర్ దక్కించుకున్న సదరు వ్యక్తి జాతరలో ఎన్నైనా బెల్ట్ షాపులు ఏర్పాటు చేసుకోవచ్చని ఎంత ధర కైనా మద్యాన్ని విక్రయించుకోవచ్చని నిర్వాహకులు అభయం ఇచ్చారు. అందుకోసం అధికార పార్టీ ప్రతినిధులతోనూ, ఎక్సైజ్ పోలీసు అధికారులతో ఎలాంటి ఇబ్బందులు ఉండబోవని తాము అన్ని చూసుకుంటామని నిర్వాహకులు మద్యం టెండర్లు దక్కించుకున్న వ్యక్తికి అభయమిచ్చారు. మద్యం టెండర్లతోపాటు అధికారులను అడ్డం పెట్టుకొని అనేక అక్రమ టెండర్లు వేసి 15 నుండి 20 లక్షల రూపాయల ఆదాయాన్ని భక్తుల నుండి వసూలు చేసేందుకు నిర్వాహకుల సిద్ధంగా ఉన్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి చిన్న మేడారం జాతర నిర్వాహకులు భక్తుల ఆర్థిక దోపిడీని కొనసాగిస్తూనే ఉండగా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. కోరిన కోరికలు తీర్చే పేదల దేవతలుగా చెప్పుకుంటున్న సమ్మక్క సారలమ్మ దర్శనం చిన్న మేడారంలో ఖరీదుగా మారడం పట్ల భక్తులు అసంతృప్తికి లోనవుతున్నారు. ఈ విషయంపై అధికారులు స్పందించి తమ నిజాయితీని చాటుకోవాలని కోరుతున్నారు. రాజపేట మండలంలో చల్లూరు, లక్ష్మక్కపల్లి మేడారం జాతరలు పేదలకు అందుబాటులో ఉంటూ ఎలాంటి ఖర్చు లేకుండా దర్శనాలు మొక్కులు కానున్న నేపథ్యంలో చిన్న మేడారం జాతర నిర్వాణ పరిస్థితి ఈ విధంగా ఉండడం విశేషం. చిన్న మేడారం జాతరలో మద్యం విక్రయ టెండర్ల పై సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులను ఫోన్ ద్వారా వివరణ కోరే ప్రయత్నం చేయగా వారు స్పందించలేదు.



# నేరేడుచర్ల మున్సిపాలిటీ బడ్జెట్ సమావేశం



నేరేడుచర్ల, ఫిబ్రవరి 15(తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల మున్సిపాలిటీలో పారిశుద్ధం తాగునీటి సరఫరా పెద్ద పీట వేస్తున్నట్లు నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ అన్నారు. గురువారం మున్సిపల్ ఆఫీసులో సమావేశం మున్సిపల్ కమిషనర్. ఎన్.వెంకటేశ్వర్లు అధ్యక్షన ఆర్థిక బడ్జెట్ సమావేశం నిర్వహించారు. నూతన చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా బడ్జెట్ ప్రవేశపెట్టారు. నేరేడుచర్ల మున్సిపాలిటీలో 2024 -25 సంవత్సర బడ్జెట్ 24 కోట్ల 17 లక్షల



90 వేలు కాగా సాధారణ పరిపాలన సిబ్బంది జీత భత్యాలు కేటాయింపు తరువాత ఇంజనీరింగ్ నీటి సరఫరా పారిశుద్ధం ప్రజారోగ్యం కార్మికుల కై 20.10 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు, అలాగే 49 లక్షలు గ్రీన్ బడ్జెట్ కు, కేటాయించినట్లు సాధారణ పరిపాలన సిబ్బంది జీతభత్యాలు కు 1 కోటి 36 లక్షలు 80 వేల రూపాయలు ఖర్చు చేస్తున్నట్టుగా అంచనా బడ్జెట్ రూపొందించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కమిషనర్, మున్సిపల్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 20న టి యు డబ్ల్యూ జే ఐజేయు సూర్యాపేట జిల్లా సర్వసభ్య సమావేశం

## - జర్నలిస్టులు అధిక సంఖ్యలో తరలి రావాలి
## - టీయూడబ్ల్యూజేఐజేయు నాయకుల పిలుపు

నేరేడుచర్ల, ఫిబ్రవరి 15(తీన్మార్ న్యూస్): ఫిబ్రవరి 20న తుంగతుర్తి లోని సిరి ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 గంటలకు జరిగే సూర్యాపేట జిల్లా టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా సర్వసభ్య సమావేశానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులు తరలిరావాలని టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు, సూర్యాపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోల నాగేశ్వరరావు, డాక్టర్ బంటు కృష్ణ, జాతీయ కౌన్సిల్ సభ్యులు మిక్కిలినేని శ్రీనివాసరావు, ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి గింజల అప్పిరెడ్డి, శంకరమంచి రవీందర్ శర్మ, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష కార్యదర్శి బత్తుల మల్లికార్జున్, రెబ్బ విజయ కుమార్, జర్నలిస్టులపై దాడుల నిరోధక కమిటీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బాదే రాము, కోదాటి విక్రమరావు లు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. జర్నలిస్టుల హక్కుల కోసం టి యు డబ్ల్యూజే ఐజేయు అహర్నిశలు కృషి చేస్తుందని వారు వివరించారు. రాష్ట్ర మంత్రులు ఉత్తం కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి,




టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నిక కాబడిన విరహత్ అలీ, ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు కొణిజేటి సత్యనారాయణ, సూర్యాపేట జిల్లాలోని శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరవుతారని వారు పేర్కొన్నారు. జర్నలిస్టులు కూడా సకాలంలో సమావేశానికి హాజరు కావాలని వారు విజ్ఞప్తి చేశారు.

# నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి

### - వరికుప్పల సుధాకర్ కు ఘనంగా సన్మానం

యాచారం, ఫిబ్రవరి 15(తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధిగా వరికుప్పల సుధాకర్ ఇటీవల నియమితులవ్వడం తో యాచారం మండలం, మల్కీజ్‌గూడ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ గురువారం రోజు ఆయనను ఘనంగా సన్మానించారు. గ్రామ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దేరంగుల పాండు, ప్రధానకార్యదర్శి వరికుప్పల అజయ్ కుమార్ ఆధ్వర్యం లో ఘనంగా శాలువాలతో సన్మానించి, శు భాకాంక్షలు, అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు





అధిష్టించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వరికుప్పల సుధాకర్ మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికీ పదవులు వస్తాయని,పార్టీ కి క్రమశిక్షణతో ఉండాలని, అంకితభావంతో పనిచేయాలని, ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి కార్యక్రమాలు, పథకాలు ప్రజలకు చేరేలా చూడాలని సూచించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసారు. ఈ యొక్క కార్యక్రమం లో జి ప్రవీణ్ రెడ్డి,బోడ మధు,ఏ జీవన్, వి.వెంకటేష్,వి శ్రీనివాస్, వి (బ్రహ్మం)యాదయ్య, విజి నందీశ్వర్, వి.ఈదయ్య, డి నారయ్య,వి శంకరయ్య,డి స్వామి, లింగారెడ్డి, చీర మహేష్, వి వంశీ, వి సురేష్, వి అజయ్, వి మీట్టు, వి రాజ్ కుమార్, వి వెంకట్, నందు, పవన్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతర కోసం వేగంగా ముస్తాబవుతున్న యాదాద్రి మేడారం చల్లూరు సమ్మక్క సారలమ్మలు

రాజాపేట, ఫిబ్రవరి 15(తీన్మార్ న్యూస్): రాజాపేట మండలం, యాదాద్రి మేడారం చల్లూరు సమ్మక్క - సారలమ్మ జాతర కోసం వేగంగా ముస్తాబు అవుతోంది. భక్తులకు ఎలాంటి ఆర్థిక నష్టం కలగకుండా ఇబ్బందులు పడకుండా ఉచిత రవాణా, ఉచిత వైద్యం, ఉచిత మంచినీటి సరఫరా, ఉచిత వసతి ఏర్పాటు, ఉచిత విద్యుత్తు ఏర్పాటు లతోపాటు చివరి రోజు ఉచిత ప్రసాద పంపిణీ కూడా నిర్వాహకులు చేపట్టనున్నారు. మొదటి జాతర అయినప్పటికీ వేలాది మంది భక్తులు మొక్కులు చెల్లించుకునేందుకు అమ్మవార్ల దర్శనం కోసం వస్తున్న సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులు చేపడుతున్నారు. ఈ సందర్భంగా గుట్టల పైన ఆహ్లాద వాతావరణం కమనీయమైన రమనీయమైన ప్రకృతి అందాల మధ్య వెలసిన అమ్మవార్ల ప్రాంగణం భక్తుల సౌకర్యం కోసం చదును చేస్తూ ఏర్పాటు చేస్తున్నారు. వాహనాల పార్కింగ్ భక్తుల వసతి దుకాణాల ఏర్పాటు కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నారు. యాదాద్రి మేడారం భక్తుల జాతరగా నిర్వాహకులు చెబుతున్నారు. ఈనెల 20వ తేదీన ఎల్లమ్మ



బోనాలు, 21వ తేదీన సారలమ్మ గద్దెపైకి రావడం, 22వ తేదీన సమ్మక్క గద్దెపైకి రావడం, 23వ తేదీ మొక్కులు 24వ తేదీ అమ్మవార్ల వనప్రవేశంతో జాతర ముగుస్తుందని ఐదు జరిగే ఈ జాతరకు అందరూ సహకరించాలని నిర్వాహకులు కోరారు.

# గిరిజనుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది

### - సేవలాల్ జయంతి కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

పెబ్బేరు, ఫిబ్రవరి 15(తీన్మార్ న్యూస్): గిరిజనుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని గిరిజన సంక్షేమం కోసం కృషి చేస్తుందని వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి పేర్కొన్నారు. గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ 285వ జయంతి సందర్భంగా వనపర్తి జిల్లా నాగవరం వద్ద గిరిజన భవన్ లో ఏర్పాటు చేసిన భోగ్ భండార్ కార్యక్రమంలో ఆయన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ స్థానిక సంస్థల కలెక్టర్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారాలకు ఒక గురువుగా గిరిజనులను సన్మార్గంలో నడిపించడానికి దిశా నిర్దేశం చేశారన్నారు. అబద్ధాలు ఆడవద్దు, జీవ హింస చేయరాదు, మత్తుపానియాలు సేవించ రాదు, విద్యాబుద్దులు నేర్చుకోవాలి, గోవులను పోషించాలి. ఇలా అనేక విషయాలను హితబోధ చేశారనీ గుర్తు చేశారు. బంజారాలు



సేవాలాల్ చూపిన మార్గంలో పయనించి ఉన్నత చదువులు, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలనీ ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన సంఘం నాయకులు, సంఘం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పద్మ శ్రీ డా.కూరెళ్ల విఠలాచార్యకు ఘనంగా సన్మానం

### - అవార్డు గ్రహీత ను సన్మనించిన ఎమ్మెల్యే వేముల



రామన్నపేట, ఫిబ్రవరి 15(తీన్మార్ న్యూస్): రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన పద్మశ్రీ అవార్డు గ్రహీత కూరెళ్ల విఠలాచార్యును భారత ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం సందర్భంగా సాహిత్య విశిష్ట సేవలను గుర్తించి డా. కూరెళ్ల విఠలాచార్యకు పద్మ శ్రీ పురస్కారం లభించిన సందర్భంగా తన స్వగృహంలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గంగుల రాజి రెడ్డి, ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి, నాయకులు పున్న నరసింహ, సిరిగి రెడ్డి మల్లా రెడ్డి, గుత్తా నరసింహ రెడ్డి, పున్న రమేష్ తదతరులు ఉన్నారు.

# కులగణన ప్రారంభం

తిరుపతి : తిరుపతి జిల్లా పరిధిలోని 40 మండలాల్లో కులగణన నమోదు ప్రక్రియ శుక్రవారం మొదలైంది. మొదటిరోజు క్షేత్రస్థాయిలో అనేకచోట్ల సర్వర్లు మొరాయించడంతో కులగణన సర్వేకు ఆటంకం ఏర్పడింది. గంటలకొద్ది సర్వర్లు పనిచేయకపోవడంతో సిబ్బందితోపాటు ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. కులగణనకు సంబంధించి ఒక్కొక్కరిని సర్వేచేసేందుకు ఐదు నుంచి పది నిమిషాల సమయం పడుతోంది. సర్వేలో సెక్షన్-1లో 8 ప్రశ్నలు, కుటుంబ పెద్ద విషయంలో 11 ప్రశ్నలు, సెక్షన్-2లో కుటుంబ సభ్యుల వివరాలకు సంబంధించి 12 ప్రశ్నలు నింపాల్సి ఉంటోంది. సర్వరు సక్రమంగా పనిచేస్తే కుటుంబం మొత్తం సర్వే చేసేందుకు 15 నుంచి 20 నిమిషాల వ్యవధి తీసుకుంటోంది. సర్వర్లు సతాయిస్తే ఇక అంతే సంగతులు. జిల్లా వ్యాప్తంగా చాలాచోట్ల సర్వే చేసేందుకు అధిక సమయం తీసుకోవడంతో క్షేత్రస్థాయి సిబ్బందికి అనేక ఇబ్బందులు తలెత్తాయి. ఆధార్‌కు సంబంధించి రెండేసిసార్లు ఓటీపీ నమోదు చేయాల్సి ఉండటంతో మరిన్ని సమస్యలు ఎదురవుతున్నాయి. జిల్లాలోని 691 సచివాలయాల పరిధిలో 12,357 క్లస్టర్లు ఉండగా 7,14,853 గృహాలకుగాను 20,56,578 మందిని సర్వే చేయాల్సి ఉంది. మొదటిరోజు 15,963 గృహాలు, 29,701 మంది కుటుంబ సభ్యులను సర్వే చేశారు. జిల్లా వ్యాప్తంగా గృహాలు 2.23%, కుటుంబ సభ్యులు 1.44% సర్వే చేసినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి.

# కేటీఆర్ కు కండ కావరం తలకెక్కి మాట్లాడుతున్నారు

### - చిరిగిన చొక్కా, రబ్బర్ చెప్పులేసుకుని తిరిగేటోడు

### - కేసీఆర్ మాటలన్నీ కొంపలు ముంచుడే...

రాజన్న సిరిసిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 15(తీన్మార్ న్యూస్): సిరిసిల్ల జిల్లాలోని తంగళ్లపల్లి మండల కేంద్రంలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కమార్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తు అయోధ్య రామ మందిరాన్ని వ్యతిరేకించినోళ్లను, అయోధ్య అక్షింతలపై రాజకీయం చేసేటోళ్లను బహిష్కరించాలని కేటీఆర్ అసలు పేరు అజయ్ రావు టిక్కెట్ కోసం ఎన్టీఆర్ వద్దకు పోయి కేటీఆర్ అని మార్చుకున్న సంగతి మాకు తెలుసని కట్టె కాలేవరకు కేసీఆర్ తెలంగాణను దోచుకుంటూనే ఉంటాడు తప్ప అభివృద్ధికి అమడధోరమ్ లో ఉంచడాని. కేసీఆర్ వన్నీ కొంపలు ముంచే ఆలోచనలే తప్ప పనికచ్చే మాటలు ఒక్కటి లెవ్వని, ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేసే పరిస్థితి లేదు ఎన్నికల కోడ్ సాకుతో హామీలను అమలు చేయకుండా దాటవేసే కుట్ర చేస్తుందని కాంగ్రెస్, బీఆర్ఎస్ దొందూ దొందేనని అవగాహనతోనే ఒకరిపై ఒకరు తిట్టుకుంటున్నారని క్రిష్ణా, కాళేశ్వరంపై విచారణ జరపాలి. దోషులను జైలుకు పంపాలని ని అయ్యా కొడుకులు ఒక్కటేనని కేటీఆర్ బతుకేందో నాకు తెలుసునని, ముడతల చొక్కా, రబ్బర్ చెప్పులేసుకుని తిరిగేటోడు అధికారాన్ని అడ్డుపెట్టుకుని వేల కోట్లు సంపాదించి తెలంగాణకు కేంద్రం పెద్ద ఎత్తున నిధులిచ్చి సిరిసిల్ల జిల్లాకు కేవలం 7 పథకాల కోసమే రూ.1408 కోట్లకుపైగా నిధులిచ్చమని, ఈ జిల్లాలో మొక్కల పెంపకం కోసమే రూ.266 కోట్లకుపైగా నిధులిచ్చింది మరి ఆ నిధులన్నీ ఏమైపోయినయ్ ఒక్క మొక్క కూడా కన్పిస్తలేదు తంగళ్లపల్లి



మండలానికి ఇచ్చిన నిధుల వివరాలను వెల్లడించిన బండి సంజయ్ పైసలిచ్చేది మోదీ... మీ కోసం కొట్లాడేది బీజేపీ... కానీ కాంగ్రెస్ కు ఓటేయడం ఎంత వరకు న్యాయం అంటూ ప్రజలను అడిగాడు, బీఆర్ఎస్ గుడిని మింగితే... కాంగ్రెస్ గుడిలోని లింగాన్ని సైతం మింగేసే బాపతు మీరు ఎంపీగా గెలిపిస్తే 150 రోజులు 1650 కి.మీల పాదయాత్ర చేసాను. మీకోసం నిరంతరం పోరాడినందుకు నాపై 100కుపైగా కేసులు పెట్టినా భయపడలేదని
కేటీఆర్ కు కండ కావరం తలకెక్కి మాట్లాడుతున్నడు
అయ్య పేరు చెప్పుకుని బతుకుతున్నడు నేను మా తాత, తండ్రి పేరు చెప్పుకుని రాజకీయాల్లోకి రాలేదు కార్యకర్తగా మొదలై ప్రజల కోసం కొట్లాడి ఎంపీ అయ్యానని కాంగ్రెస్ పార్టీ భస్మాసుర హస్తమేనంటు మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికలల్లో కమలం పువ్వుకు ఓటువేసి బీజేపీకి మోదీని మళ్లీ ప్రధానిని చేద్దాం అని అన్నారు ఇట్టి కార్యక్రమంలో రాణి రుద్రమ మండల నాయకులు పాల్గొన్నారు.

# గీత కార్మికునికి గాయాలు



రాజాపేట, ఫిబ్రవరి 15(తీన్మార్ న్యూస్): రాజాపేట మండలం, బేగంపేట గ్రామానికి చెందిన గీత కార్మికుడు జామ చెట్టు భాస్కర్ ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి పడి గాయాల పాలయ్యాడు. ఎప్పటిలాగే కళ్ళు గీసేందుకు చెట్టు ఎక్కగా జారి పడిపోవడంతో గాయాల పాలైన భాస్కర్ ను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వం ఆదుకొని మెరుగైన చికిత్స అందించి 10 లక్షల రూపాయల ఆర్థిక సాయం చేయాలని గీత కార్మిక సంఘం అధ్యక్షుడు వెంకటయ్య కోరారు. చికిత్స పొందుతున్న భాస్కర్ ను సిపిఐ మండల శాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం పరామర్శించారు.

# ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కలిసిన హసన్ పర్తి సిఐ జే.సురేష్



హన్మకొండ, ఫిబ్రవరి 15(తీన్మార్ న్యూస్): హైదరాబాద్ లోని ఎమ్మెల్యే కోటర్స్ నందు హనుమకొండ జిల్లాలోని హసన్ పర్తి పోలీస్ స్టేషన్ నూతన సిఐ బాధ్యతలు స్వీకరించిన జే.సురేష్ గౌరవ వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు ను బొకే ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారితో కాసేపు ముచ్చటించారు.

# నెలాఖరులోపు 'రైతుబంధు' పూర్తి:మంత్రి తుమ్మల

నందిపేట్, : ఎన్ని ఇబ్బందులు ఎదురైనా రైతు డిక్లరేషన్‌ను అమలు చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. నెలాఖరులోపు రైతుబంధు ప్రక్రియ పూర్తి చేస్తామని చెప్పారు. ఆర్థికంగా కష్టమైనా రుణమాఫీ ప్రక్రియ కూడా చేపడతామన్నారు. నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండలం ఆంధ్రనగర్‌లో ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని మంత్రి తుమ్మల ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్టీఆర్ శిష్యుడిగా రాజకీయాల్లోకి వచ్చిన తాను రైతు పక్షపాతిని అని, ఎన్టీఆర్ ఆశయాలకు అణుగుణంగా రైతుల కోసం పని చేస్తానన్నారు. రైతుల అవసరాలు, కష్టాలు తీర్చడానికి, అన్నదాతల భవిష్యత్తు కోసం ఎంత కష్టమైనా, ఇబ్బంది అయి నా రైతు డిక్లరేషన్‌లో ప్రకటించిన హామీలన్నీ అమలు చేస్తామని చెప్పారు. ఇప్పటికే రెండు ఎకరాల్లోపు భూమి ఉన్న 29 లక్షల మందికి రైతుబంధు డబ్బులు ఖాతాల్లో పడ్డాయని తెలిపారు. మిగతా వారికి సైతం ఈ నెలాఖరులో పూర్తి చేస్తామన్నారు. రూ.2 లక్షల పంట రుణం ఒకేసారి మాఫీ చేయడం

# పాలకవీడు ఎంపీడీవోగా జి లక్ష్మి బాధ్యతలు



పాలకవీడు, ఫిబ్రవరి 15(తీన్మార్ న్యూస్): పాలకవీడు మండలం నూతన ఎంపీడీవోగా జి.లక్ష్మి గురువారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారులను బదిలీ చెయడంతో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్య గోపాల్, డెక్కన్ సిమెంట్ డీజీఎం నాగమల్లేశ్వరరావు, ఎంపీఓ ఏ.దయాకర్, మోతిలాల్, ఏపీవో రాజు, కార్యాలయ సిబ్బంది, టైపిస్టు పిచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

# టీబీజీకేఎస్ కార్యకర్తలకు అండగా ఉంటా

ఒబ్బెన,: బెల్లంపల్లి ఏరియా లోని టీబీజీకేఎస్ కార్యకర్తలు, కార్మికులకు అండగా ఉంటానని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. గోలేటిటౌన్‌షిప్‌లోని టీబీజీకేఎస్ కార్యాలయంలో యూనియన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గుర్తింపు సంఘం ఎన్నికల్లో యూనియన్ నిర్ణయం ప్రకారం పని చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సింగరేణి కార్మికులకు ఎన్నో హక్కులు కల్పించారని గుర్తు చేశారు. టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజు శ్రీనివాసరావు, కేంద్ర కమిటీ నాయకుడు ధరావత్ మంగీలాల్, ఏరియా కమిటీ నాయకులు గజ్జెల్లి చంద్రశేఖర్, మాంతు సమ్మయ్య, మారిన వెంకటేశ్వర్లు, అలవేణి సంపత్, మాజీ ఉపాధ్యక్షుడు నల్లగొండ సదాశివ్, ఖైర్‌గూడ పిట్ కార్యదర్శి కార్నాథం వెంకటేశం, సీహెచ్‌పీ పిట్ కార్యదర్శి మెరుగు రమేశ్, వర్క్‌షాప్ పిట్ కార్యదర్శి రాజేశం, ఏరియా అసుపత్రి పిట్ కార్యదర్శి అనుముల సత్యనారాయణ, సివిల్ డిపార్టుమెంట్ పిట్ కార్యదర్శులు శ్రీనివాస్, విజ్జన్న, జీఎం కార్యాలయ అసిస్టెంట్ పిట్ కార్యదర్శి మంకయ్య, స్టోర్స్ పిట్ కార్యదర్శి రమేశ్, మహిళ నాయకురాళ్లు వరలక్ష్మి, భాగ్యలక్ష్మి, తదితరులున్నారు.

# అక్రమ నిర్మాణాలు తొలగేనా..?

ఆదిలాబాద్ :న్యూహౌసింగ్‌బోర్డు పరిధి కేసీబీ గార్డెన్ సమీపంలో గల బల్దియా స్థలంలో అక్రమంగా చేపట్టిన మడిగెల నిర్మాణాల పనులు మళ్లీ యథేచ్ఛగా సాగుతున్నాయి. ఇటీవల అక్రమ నిర్మాణాలు నిలిపివేయడంతో పాటు స్థలానికి సంబంధించిన డాక్యుమెంట్స్ తీసుకు రావాలని ఆదేశిస్తూ మున్సిపల్ కమిషనర్ ఏ.శైలజ సదరు నిర్మాణదారుడికి నోటీసులు జారీచేశారు. అయితే గడువులోపు నిర్మాణదారు ఎలాంటి డాక్యుమెంట్స్ చూప లేదు. దీంతో స్థలంపై ఎలాంటి స్పష్టత లేకపోవడంతో విషయాన్ని కమిషనర్ జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. ఇదిలా ఉంటే నిర్మాణదారుడు గుట్టుచప్పుడు కాకుం డామళ్లీ పనులు చేపట్టడం గమనార్హం. కమిషన ర్ ఆదేశాలు బేఖాతర్ చేస్తూ కాంక్రిట్ మిక్సర్ తెప్పించి కూలీలద్వారా ఫ్లోరింగ్ పనులు దర్జాగా చేపట్టారు. మూడు మడిగెల్లో పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. అక్రమంగా సాగుతున్న పనుల విషయాన్ని 'సాక్షి' మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా వాటికి ఎ లాంటి అనుమతులు లేవని, తక్షణమే నిలిపివేయిస్తున్నట్లుగా తెలిపారు. కమిషనర్ ఆదేశాలతో అక్క డికి వెళ్లిన పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు పనులను నిలిపివేయించారు. స్థలానికి సంబంధించిన డాక్యుమెంట్స్ చూపించాలని లేకుంటే నిర్మాణాలు కూల్చివేస్తామని హెచ్చరించారు. అయితే పనుల ఆపివేత వరకే ఇది పరిమితమవుతుం దా.. అక్రమనిర్మాణాలు కూల్చివేస్తారా అనేది గురువారం వరకు వేచి చూడాల్సిందే.

# కరవు కాటేసింది.. ఆదుకోండి సారూ



పలమనేరు : కనీసం పెట్టుబడులూ దక్కలేదు. పశుగ్రాసం లేక మూగజీవాలు ఇబ్బందులు పడ్డాయి. చేసేది లేక వాటిని తెగనమ్ముకుని జీవనం సాగించాం. కరవు రైతుల జీవితాలపై తీవ్ర ప్రభావాన్ని చూపింది. సాయం చేసి ఆదుకోవాలని పలువురు రైతులకు జిల్లాలో కరవు పరిశీలనకు వచ్చిన కేంద్ర బృందం ఎదుట మొర పెట్టుకున్నారు. జిల్లాలోని కరవు పరిస్థితిని అంచనా వేసేందుకు కృష్ణా, గోదావరి బేసిన్ ఆర్గనైజేషన్ సభ్యుడు, సెంట్రల్ వాటర్ కమిషన్ డైరెక్టర్ పి. దేవేంద్రరావు నేతృత్వంలో కేంద్రం బృందం జేసీ శ్రీనివాసులతో కలిసి జిల్లాలో పర్యటించారు. ముందుగా పలమనేరు మండలం గుండ్లపల్లె, శ్రీరంగరాజపురం గ్రామాల్లో వేరుసెనగ పంట నష్టాన్ని అంచనా వేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ ఆక్రందన అధికారుల ఎదుట వెలిబుచ్చారు. అనంతరం జేసీ మాట్లాడుతూ కరవు మండలాలుగా ప్రకటించిన పలమనేరు, రామకుప్పం, గంగవరం, రొంపిచెర్లలో భూగర్భ జలమట్టాలు, నీటి లభ్యత తక్కువగా ఉందన్నారు. దానికి అనుగుణంగా రైతులు పంటలు పండిస్తున్నారని చెప్పారు. జిల్లాలో 2023 ఖరీఫ్‌లో 51,266 హెక్టార్లలో వేరుసెనగ సాధారణ సాగు లక్ష్యం కాగా కేవలం 15,038 హెక్టార్లలో సాగైందన్నారు. అందులోనూ చాలా మేర ఎండిపోయినట్లు గుర్తించామని బృందానికి వివరించారు. అనంతరం కేంద్ర బృంద సభ్యులు దేవేంద్రరావు స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలను నివేదిక రూపంలో కేంద్రానికి అందజేస్తామన్నారు. రైతుల ఇబ్బందులు, పంట నష్టంపై సమగ్ర వివరాలు పొందుపరుస్తామని హామీ ఇచ్చారు. శిక్షణ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మి ప్రసన్న, జిల్లా వ్యవసాయాధికారి మురళీధర్‌రెడ్డి, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి ప్రభాకర్, జిల్లా పట్టుపరిశ్రమ అధికారి శోభారాణి పాల్గొన్నారు. నాకున్న 2 ఎకరాల్లో వేరుసెనగ సాగు చేశా. పెట్టుబడి రూ.70 వేలు వచ్చింది. అయితే దిగుబడులు రాకపోవడంతో కేవలం రూ.10 వేలు మాత్రమే చేతికి వచ్చింది. అప్పు తెచ్చి సాగు చేపట్టా. గతంలో దిగుబడిలో విత్తనం కోసం కొంత మేర దాచుకునే వాళ్లం. ఇప్పుడా పరిస్థితి లేదు. పరిహారంతో పాటు, రాయితీ విత్తనాలు అందించాలి.

# కడుపు మండుతుంటే కవ్వింపు చర్యలా?

కాకినాడ– న్యూస్‌టుడే బృందం: సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్‌వాడీలు రోడ్డెక్కారు... సర్కారు పట్టించుకోవడంలేదనికడుపు మండి మూడు రోజులుగా సమ్మెచేస్తున్నారు.. పరిష్కారం చూపాల్సిన ప్రభుత్వం ప్రత్యామ్నాయం పేరు చెప్పి రెవెన్యూ, ఐసీడీఎస్, సచివాలయ సిబ్బందిని రంగంలోకి దింపేసింది. తాళాలు పగలగొట్టించి మరీ కేంద్రాలు తెరిపించింది.. సుత్తులు, బండరాళ్లు, గునపాలతో వీరు రావడం చూసి నివ్వెరపోవడం స్థానికుల వంతయింది. కొన్నికేంద్రాల వద్ద వైకాపా నాయకులు దగ్గరుండి మరీ తాళాలు బద్దలుకొట్టడం విమర్శలకు తావిచ్చింది. సమ్మెపై ఉక్కుపాదం మోపినా ఆందోళన విరమించేదిలేదని అంగన్‌వాడీ సిబ్బంది స్పష్టంచేశారు. కలెక్టరేట్, ఐసీడీఎస్ పీడీ, తహసీల్దారు కార్యాలయాల ఎదుట దీక్షలు కొనసాగాయి. వీరికి తెదేపా, జనసేన నాయకులు మద్దతు తెలిపారు. మరికొన్నిచోట్ల చిన్నారుల తల్లులు సైతం సంఘీభావం పలికారు. ప్రభుత్వ ఆదేశాలతో రెవెన్యూ, ఐసీడీఎస్, మున్సిపల్, గ్రామ– వార్డు సచివాలయ సిబ్బంది శుక్రవారం తాళాలు పగలగొట్టి అంగన్‌వాడీ కేంద్రాలను తెరిచారు. కొన్నిచోట్ల అంగన్‌వాడీ కార్యకర్తలతోపాటు తెదేపా, జనసేన నాయకులు ప్రతిఘటించారు.. సమ్మె విఫలం చేయడానికి వైకాపా నాయకులను, కీలక శాఖలను ప్రభుత్వం రంగంలోకి దింపడంపై అభ్యంతరం వ్యక్తమైంది. తాము అద్దెకిచ్చిన



భవనాల తాళాలను పగలగొట్టడం ఏమిటని యజమానులు సైతం నిలదీశారు. తాళ్లరేవు మండలం కోరింగ పంచాయతీ సీతారామపురంలో పంచాయతీ కార్యదర్శి రామరాజు, వైకాపా నాయకులు పెయ్యల శ్రీనివాస్, పెసింగి వర్మ సమక్షంలో ప్రైవేటు వ్యక్తితో అంగన్‌వాడీ కేంద్రం తాళాలు పగలగొట్టించారు. మాధవరాయునిపేటలో వైకాపా నాయకుడు ఎన్.శ్రీమన్నారాయణ దగ్గరుండి తాళం పగలగొట్టించి తెరిపించారు. జి.వేమవరంలో వైకాపా నాయకులు ఎన్.శ్రీనివాసరావు, మట్టా లింగమూర్తి కేంద్రం తెరిపించారు.నీ అమలాపురం మార్కెట్ వీధిలో వైకాపా కౌన్సిలర్ బండారు గోవింద్ స్వయంగా కేంద్రం తాళాలు పగలగొట్టారు.

# ఈఎస్ఐకి సామగ్రి సరఫరా నిలిపివేత



రాజమహేంద్రవరం:కార్మికులకు ఉండేదే తక్కువ జీతాలు. ఆ మొత్తంతోనే కుటుంబాన్ని పోషించుకోవాలి. ఆరోగ్య సమస్యలు తలెత్తితే బోలెడు ఖర్చు. వారికి వైద్య సేవలు అందించేందుకు ఈఎస్ఐ ఆసుపత్రే ఆధారం. అలాంటి కీలకమైన రాజమహేంద్రవరం ఈఎస్ఐ ఆసుపత్రికి సుస్తీ చేసింది. అనారోగ్య సమస్యతో వెళ్తే, వ్యాధి నిర్ధారణ చేసే పరిస్థితి లేకపోవడంతో ప్రైవేటు ల్యాబ్‌లకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంటోంది. సాధారణ బీపీ, మధుమేహం తదితర పరీక్షలు మినహాయిస్తే మిగిలిన వాటికి అవసరమైన రసాయనాలు మాత్రం నెలల తరబడి రావట్లేదు. సిరంజీలు, దూది, ఐవీ సెట్లు లేకపోవడం గమనార్హం. ఇదేమని ప్రశ్నిస్తే గుత్తేదారుకు బకాయిలు చెల్లించకపోవడంతో ఆపేశారని వైద్యాధికారులు చెబుతున్నారు. సెంట్రల్ డ్రగ్‌స్టోర్‌కు విలువైన మందులు సరఫరా అవుతున్నా సిరంజీలు, సిలైన్స్, ఐవీ సెట్స్ లేవు. కొన్ని సందర్భాల్లో వైద్యులు కొంతమేర చందాలు వేసుకుని సమకూర్చుతున్నారు. లేకుంటే కార్మికులే కొనుగోలు చేసుకోవాలి. డ్రగ్ స్టోర్ నుంచి ఉభయగోదావరి జిల్లాకు ఆర్టీసీ ద్వారా మందులు సరఫరా చేయాల్సి ఉంది. రెండేళ్లుగా ఆ బిల్లులు చెల్లించకపోవడంతో దాదాపు రూ.7 లక్షల బకాయిలు పేరుకుపోయాయి. ఆర్టీసీ ముందుకు రాకపోవడంతో ఆసుపత్రి అంబులెన్స్ వాహనాల్లో సరఫరా చేస్తున్నారు. ఆసుపత్రిలో సాధారణంగా 24 రకాల పరీక్షలకు అవకాశం ఉన్నా సాధారణ మినహా సగం మేర ఇతర వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయట్లేదు. మలేరియా, డెంగీ, హెచ్‌ఐవీ, సీఆర్‌పీ, ఆర్‌ఏ, ఏఎస్‌వో, థైరాయిడ్ తదితర పరీక్షలు నెలల తరబడి జరగట్లేదు. సెల్‌కౌంట్‌కు సంబంధించిన రసాయనాలు సైతం తక్కువగా ఉన్నాయి. ప్రైవేటుగా చేయిస్తే రూ.100 నుంచి రూ.500 వరకు కార్మికులపై భారం పడుతోంది. గతంలో నెలకు సగటున మూడు వేల పరీక్షలు జరగ్గా, ప్రస్తుతం ఆ సంఖ్య 1,000 దాటట్లేదు. కొన్ని పరిశ్రమలు సామాజిక బాధ్యతతో రూ.లక్షల విలువైన యంత్ర సామగ్రి అందిస్తున్నారు. రసాయనాలు, సర్జికల్ సామగ్రి సరఫరా చేసే గుత్తేదారుకు సుమారు రూ.4 లక్షల బకాయిలు ఉండడంతో వాటి సరఫరా నిలిపేశారు. దీంతో విలువైన యంత్ర సామగ్రిని వినియోగించలేని పరిస్థితి.

# మిగ్‌జాం నష్టం రూ.246.52 కోట్లు

రాజమహేంద్రవరం: ఇటీవల సంభవించిన మిగ్‌జాం తుపాను జిల్లాను అతలాకుతలం చేసింది. ప్రజలకు అపార నష్టాన్ని మిగిల్చింది. భారీ వర్షాలతో పలు గ్రామాలను ముంచింది. ఈదురుగాలులతో బీభత్సం సృష్టించింది. ఆయా ప్రభుత్వ శాఖల పరిధిలో మొత్తం రూ.246.52 కోట్ల మేర నష్టం సంభవించినట్లు అధికారులు అంచనా వేశారు. దీనిలో తాత్కాలిక నష్టం రూ.27.7 కోట్లుగా, శాశ్వత నష్టం రూ.219.44 కోట్లుగా అంచనా వేశారు. శాఖల వారీగా సంభవించిన నష్టాలపై అంచనా నివేదికలను ప్రభుత్వానికి పంపించారు. ఈ ప్రకారం జిల్లాలోని 18 మండలాల్లో 98 గ్రామాలు ప్రభావితంకాగా 12 గ్రామాలు ముంపునకు గురయ్యాయి. 1,275 మంది తుపాను ప్రభావానికి గురయ్యారు. పట్టణాల్లో ఎక్కడా ముంపు లేదని నివేదికలో పేర్కొనడం గమనార్హం. ఆయా గ్రామాల్లో సహాయక చర్యల్లో భాగంగా 32 ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు 576 ఆహార పొట్లాలు, 960 తాగునీటి ప్యాకెట్లు, 25.15 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. శాఖల వారీగా నష్టం వివరాలిలా ఉన్నాయి. మొత్తం 173 గృహాలు దెబ్బతిన్నాయి. వీటిలో పూర్తిగా దెబ్బతిన్న పక్కాఇల్లు ఒకటి, కచ్చాఇళ్లు 27 ఉన్నాయి. పాక్షికంగా దెబ్బతిన్నవి 83 ఉండగా వీటిలో గుడిసెలు 62, నీట మునిగినవి 1057, ఎక్కువ సమయం 24 గంటలకు పైగా ముంపులో ఉన్నవి 1057, వారం రోజుల కంటే ఎక్కువ కాలం ముంపులో ఉన్నవి 369 ఉన్నాయి. దెబ్బతిన్న ఇళ్ల మొత్తం అంచనా విలువ రూ.17.3 లక్షలుగా చూపారు. పశుసంవర్ధక: ఆవులు ఆరు, గొర్రెలు 5 మృతిచెందగా రూ.2.10 లక్షల నష్టం జరిగింది. పౌల్ట్రీ, పశువుల కొట్టాలు, పశువైద్యశాలకు ఎటువంటి నష్టం జరగలేదు. ఆర్అండ్‌బీ: భారీ వర్షాలకు 347.12 కిలోమీటర్ల మేర ఉపరితల రోడ్లు దెబ్బతిన్నాయి. తాత్కాలిక నష్టాలు రూ.11.19 కోట్లు, శాశ్వత నష్టాలు రూ.137.15 కోట్లు. పంచాయతీరాజ్: మొత్తం 224.08 కిలోమీటర్ల మేర 70 రోడ్లు దెబ్బతిన్నాయి. మూడు భవనాలు పాడయ్యాయి. శాఖాపరంగా తాత్కాలిక నష్టాలు రూ.1588.8 లక్షలు,



శాశ్వత నష్టాలు రూ.7987.3 లక్షలు. పురపాలక: ఆయా పట్టణాల్లో 91 వీధి దీపాలు, ఒక భవనం దెబ్బతినగా మొత్తం రూ.1.36 కోట్ల నష్టం జరిగింది. మత్స్యశాఖ: దెబ్బతిన్న పడవలు, వలలు 9, పూర్తిగా దెబ్బతిని పాడైపోయిన పడవ ఒకటి, నష్టం జరిగిన చేపలు, రొయ్యల చెరువులు 12. మొత్తం మత్స్య సంపద నష్టం రూ.12.72 లక్షలు. విద్యుత్తు: 33 కేవీ ఫీడర్లు 46, 11 కేవీ ఫీడర్లు 238, సబ్‌స్టేషన్లు 46 తుపాను ప్రభావానికి గురయ్యాయి. 33 కేవీ స్తంభాలు 14, 11 కేవీ స్తంభాలు 111, ఎల్‌టీ స్తంభాలు 74 దెబ్బతిన్నాయి. మొత్తం శాఖాపరంగా రూ.73.8 లక్షలు నష్టం వాటిల్లింది. వ్యవసాయం: వ్యవసాయ, ఉద్యాన పంటలకు సంబంధించి మొత్తం 16352.37 హెక్టార్లలో వివిధ పంటలు తుపాను ప్రభావానికి గురయ్యాయి. వీటిలో 14621.8 హెక్టార్లలో వ్యవసాయ, 1730.57 హెక్టార్లలో ఉద్యాన పంటలు ఉన్నాయి. వీటికి సంబంధించి ప్రభుత్వ నిబంధనల మేరకు క్షేత్రస్థాయిలో నష్టంపై చేపట్టిన గణన చివరి దశకు వచ్చింది. ఈ జాబితాను ఈ నెల 18 నుంచి 23 వరకు ఆర్బీకేల వద్ద ప్రదర్శించి తుది జాబితాను 24న ప్రభుత్వానికి పంపించనున్నట్లు సంబంధిత శాఖల అధికారులు చెబుతున్నారు.

# పని భారం.. అల్ప వేతనం ఆశాల నిరసన పర్వం

అమలాపురం:గర్భిణులు, బాలింతలు, శిశువుల ఆరోగ్య సంరక్షణతోపాటు అందరూ ఆరోగ్యంగా ఉండాలని అహర్నిశలు కష్టపడుతూ ఇంటింటికీ వెళ్లి నవ్వుతూ పలకరించే ఆశా కార్యకర్తలు పోరుబాట పట్టారు. తమ సమస్యలు పరిష్కరించకుండా వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని నిరసిస్తూ ఆశాలు మహాధర్నా, వంటావార్పు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అమలాపురంలోని కలెక్టరేట్ ఎదురుగా సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం జిల్లా నలుమూలల నుంచి సుమారు వెయ్యిమంది ఆశా కార్యకర్తలు కదం తొక్కారు. ఎన్నికలకు ముందు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, చట్టబద్ధ సౌకర్యాలు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయస్థానాలు చెప్పినట్లు తమకు కనీస వేతనం కూడా చెల్లించడం లేదని వాపోతున్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పని భారం పెంచిందన్నారు. రూ.10 వేలు ఇస్తున్నామనే పేరుతో 24 గంటలు వెట్టిచాకిరీ చేయిస్తున్నారని, వైద్యారోగ్య సిబ్బంది చేయాల్సిన అనేక రకాల పనులు తమతోనే చేయిస్తున్నారని బాధపడుతున్నారు. శిక్షణ ఇవ్వకుండా 14 రకాల యాప్‌ల ద్వారా పనిచేయిస్తున్నారన్నారు. ఫోన్లు పనిచేయకపోతే కొత్తవి కొనుక్కుని పనిచేయాలని, లేదంటే ఉద్యోగాల నుంచి తొలగిస్తామని బెదిరిస్తున్నారని, 26 రకాల రికార్డులు రాయాలని హింసిస్తున్నారని, ఎన్‌హెచ్‌ఎం నిబంధనలకు భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఒత్తిడికి గురిచేస్తోందని వాపోయారు. ఒత్తిడి తట్టుకోలేక మానసిక ఆందోళనకు గురవుతున్నామని, రాష్ట్ర ప్రభుత్వం ఇవేమీ పట్టించుకోకపోవడంతోనే తమ సమస్యలపై పోరుకు



సిద్ధమయ్యామని తెలిపారు. కలెక్టరేట్ వద్ద రహదారిపై బైఠాయించి తమ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వ ఒత్తిడికి తలొగ్గేది లేదని, భారీఎత్తున పోరాటానికి దిగుతామని హెచ్చరించారు. కె.కృష్ణవేణి, దుర్గాప్రసాద్, ఎన్.బలరాం, బి.ఎస్తేర్‌రాణి, సూర్యవతి, సీత, వరలక్ష్మి, రాణి తదితరులు పాల్గొన్నారు. ఆశావర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలివ్వాలి. పనిభారం తగ్గించాలి. రికార్డులు, ఆన్‌లైన్ ఏదో ఒకటే పనిచేయించాలి. సంక్షేమ పథకాలు అమలు చేయాలి. కరోనా కాలంలో మరణించిన ఆశాలకు రూ.10 లక్షల పరిహారం ఇవ్వాలి. ఏ కారణంతోనైనా ఆశావర్కరు మరణించినా రూ.10 లక్షల గ్రూపు బీమా వర్తింపజేయాలి. ఉద్యోగ విరమణ ప్రయోజనాలు రూ.5 లక్షలు ఇవ్వాలి. 62 ఏళ్ల ఉద్యోగ విరమణ జీవోను వర్తింపజేయాలి.

# రెచ్చిపోతున్న భూబకాసురులు



జగ్గంపేట,:సీలింగ్, మిగులు భూములు ఎక్కడికక్కడ కబ్జాకు గురవుతున్నాయి. వీటికి సంబంధించిన దస్త్రాలను సైతం కొందరు పెద్దలు తారుమారు చేస్తున్నారు. ఎకరం సుమారు రూ.40 లక్షలు పలికే సీలింగ్, మిగులు భూములను ఇప్పటికే కొందరు ప్రజాప్రతినిధుల అండదండలతో దర్జాగా సాగు చేసుకుంటున్నారు. రాజపూడి, గుర్రంపాలెం రెవెన్యూ పరిధిలో సుమారు ఏడు ఎకరాల సీలింగ్ భూములు భూస్వాముల స్వాధీనంలో ఉన్నాయి. 270/2ఎలో సుమారు 10.30 ఎకరాలు ఉండగా నాలుగేళ్ల క్రితం గుర్రంపాలెం గ్రామంలో తప్పుడు పత్రాలు సృష్టించి 2.50 ఎకరాలకు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. మరో రెండు ఎకరాల సీలింగ్ భూమిని ఆక్రమించుకుని ఆయిల్‌పాం తోటలు వేసుకుని దర్జాగా అనుభవిస్తున్నారు. బడా భూస్వామి ఆక్రమించుకున్న భూమిని ఆనుకుని ఉన్న 6.63 ఎకరాల సీలింగ్ భూమిని తృణమో ఫణమో ఇచ్చి రాయించేందుకు ప్రయత్నాలు జోరుగా చేస్తున్నట్లు తెలుస్తోంది. గుర్రంపాలెం శివారు బలభద్రపురం గ్రామ రెవెన్యూ పరిధిలో 270/2ఎలో ఉన్న మరో 6.63 ఎకరాల కోసం వైకాపాకు చెందిన నాయకులు ఎర వేస్తున్నారు. ఈ భూములను 20 ఏళ్లుగా సాగుచేసుకుంటున్న దళితులు, బీసీలను పక్కన పెట్టి అధికార పార్టీకి చెందిన సర్పంచి తనయుడితో సహా మరో 8 మంది పార్టీ కార్యకర్తలకు పట్టాలు మంజూరు చేసేందుకు పంచాయతీలో తీర్మానం చేసి తహసీల్దారు కార్యాలయానికి పంపించారు. రెవెన్యూ అధికారులు 16 మందికి పట్టాలు మంజూరుకు జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక పంపించారు. 16 మంది లబ్ధిదారుల్లో ఏడుగురు మాత్రమే సాగుదారులు ఉండగా మిగిలినవి అధికార పార్టీకి చెందిన కార్యకర్తలు, నాయకులే ఉన్నట్లు తెలుస్తుంది. దీనిపై 16 రోజులుగా సాగుదారులు ఆందోళనబాట పట్టడంతో ఆర్డీవో చర్చించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. సీలింగ్ భూములను పార్టీ నాయకులకు కట్టబెట్టే యత్నంతో ఎమ్మెల్యే చంటిబాబు పాత్ర ప్రధానంగా ఉందని సాగుదారులు ఈ సందర్భంగా ఆరోపిస్తున్నారు.

# విద్యుత్తు పొదుపు పాటిద్దాం

రాజమహేంద్రవరం: ప్రతిఒక్కరూ విద్యుత్తు వినియోగంలో పొదుపు పాటించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ జేసీ తేజ్‌భరత్ సూచించారు. విద్యుత్తు పొదుపుపై గృహాలు, పరిశ్రమలు, వ్యాపార సముదాయాల ప్రజలకు ముఖ్యంగా యువతకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కలెక్టరేట్ ఆవరణలో జాతీయ విద్యుత్తు పొదుపు వారోత్సవాలు, అవగాహన ర్యాలీని జెండాఊపి ఆయన ప్రారంభించారు. గోడపత్రికలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పొదుపు చర్యలు పాటించడం ద్వారా బొగ్గు, గ్యాస్, క్రూడ్‌ఆయిల్ వంటి శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గించి భావితరాలకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఈపీడీసీఎల్ రాజమహేంద్రవరం సర్కిల్ ఎస్ఈ టి.ఇ.ఎస్.ఎన్.మూర్తి మాట్లాడుతూ ఈ వారోత్సవాలను ఈ నెల 20 వరకు నిర్వహిస్తామన్నారు. తొలిరోజు ర్యాలీ నిర్వహించామని, మిగిలిన రోజుల్లో 'విద్యుత్తు పొదుపు–ప్రాముఖ్యత'పై అవగాహన సదస్సులు, విద్యార్థులకు పోటీలు, జానపద కళాప్రదర్శనలు నిర్వహిస్తామన్నారు. ఆర్డీవో చైత్రవర్షిణి, విద్యుత్తుశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు. విధి నిర్వహణలో అలసత్వం చూపరాదని, ఇచ్చిన లక్ష్యాలను సకాలంలో నూరుశాతం సాధించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ తేజ్‌భరత్ స్పష్టం చేశారు. కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో పశు సంవర్ధక, వ్యవసాయ, పౌరసరఫరాల తదితర శాఖల అధికారులతో సమీక్షించారు. నిబద్ధతతో బాధ్యతలు నిర్వహించాలన్నారు. ధాన్యం కొనుగోళ్లు మరింత వేగవంతం చేయాలని, తుపానుకు దెబ్బతిన్న పంటలకు



సంబంధించి గణన(ఎన్యుమరేషన్) త్వరగా పూర్తిచేసి తుది నివేదిక సమర్పించాలని సూచించారు. అనంతరం రీసర్వేపై మండల స్థాయి అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి నిర్ణీత గడువులోగా పూర్తి చేయసేందుకు తహసీల్దార్లు తమ పరిధిలోని సిబ్బందికి సరైన మార్గనిర్దేశం చేయాలన్నారు. సమ్మె కారణంగా జిల్లాలో మూతపడిన అంగన్‌వాడీ కేంద్రాల్లో 1,541 కేంద్రాలు గురువారం తెరిపించామని, ఇంకా తెరుచుకోని 15 కేంద్రాల్లో పిల్లలు ఇబ్బంది పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టిపెట్టాలని ఆదేశించారు. 22,403 మంది రైతుల నుంచి మొత్తం 1,63,633.440 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి 20,256 ఎఫ్‌టీవోలకు గాను రూ.212.42 కోట్లు రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేసినట్లు చెప్పారు.

# దళితుల భూముల్లో ఇసుక దోపిడీ

తాళ్లపూడి, న్యూస్‌టుడే: అక్రమార్కులు లంకభూములనూ వదలట్లేదు. తాతముత్తాల నుంచి సంక్రమించిన భూముల్లోకి చొరబడ్డారు. ఇటీవల ఓ గ్రామానికి చెందిన ప్రజలు అడ్డుకుంటే రెండురోజులు నిలిపేశారు. తాజాగా మరో వైపు నుంచి తవ్వి, తరలిస్తుండటంతో మరో గ్రామం ప్రజలు అడ్డుకున్నారు. ఇదంతా జరుగుతోంది.. హోంమంత్రి తానేటి వనిత నియోజకవర్గమైన తాళ్లపూడి మండలంలో. వివరాల్లోకి వెళ్తే.. తాళ్లపూడి మండలం బల్లిపాడు, కొవ్వూరు మండలం చిడిపి సరిహద్దులో ఓపెన్‌ర్యాంపులో ఇసుక అక్రమ తవ్వకాలు సాగుతున్నాయి. ఈనెల 12న చిడిపి గ్రామానికి చెందిన 97 మంది దళిత రైతులు వీటిని అడ్డుకున్నారు. తవ్వకాలు నిలిచిపోయాయి. ప్రస్తుతం మరోవైపు నుంచి తవ్వకాలు సాగిస్తుండటంతో తాళ్లపూడి మండలం వేగేశ్వరపురానికి చెందిన 54 మంది దళితులు తవ్వకాలు అడ్డుకుని రహదారిపై నిరసన చేపట్టారు. పోలీసులు అక్కడకు చేరుకుని, ఇబ్బందులుంటే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఇప్పటి వరకు తమభూముల్లో తవ్విన ఇసుకకు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ది ఫీల్డ్ లేబర్ కో–ఆపరేటివ్ సొసైటీ పేరుతో ప్రభుత్వం సుమారు 54 మందికి 54 ఎకరాలు ఇచ్చిందని వారు చెబుతున్నారు. ఏటా ఈ



భూములను ఆడిట్ చేయిస్తున్నామన్నారు. సంబంధిత పట్టాలు తమ వద్దే ఉన్నాయన్నారు. తాతముత్తాతల నుంచి వచ్చిన ఈ భూముల్లో అపరాలు, కూరగాయలు, ఆకుకూరలు సాగు చేసేవారమని, వరదల కారణంగా ఇసుక మేటలు వేసిందన్నారు. రాకపోకలకు కంకర రహదారిని నిర్మించారు. ఇసుక లారీలు దిగబడిపోకుండా ఉండేందుకు కొబ్బరి కొమ్మలను వేస్తున్నారు. నాలుగైదు ట్రాక్టర్ల కొబ్బరి కమ్మలను తెచ్చి దారి ఏర్పాటు చేస్తున్నారు.

# రాయితీలు లేక నేతన్న దిగాలు

మేడికొండూరు :మంగళగిరి, తెనాలి, పొన్నూరు, ఫిరంగిపురం మండలాల్లో విస్తరించి ఉన్న ఈ సంఘాలు వేల మందికి ఉపాధి కల్పించేవి. ప్రోత్సాహకాలు, రాయితీలు లేక ప్రభుత్వ సాయం అందక వాటి మనుగడ కష్టతరంగా మారింది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో అయిదేళ్ల క్రితం 70 సంఘాలుండేవి. ప్రస్తుతం 28 మాత్రమే ఉన్నాయి. మిగిలినవన్నీ మూతపడ్డాయి. గతంలో కూలీలు 4,000 మంది పని చేసే వారు ప్రస్తుతం 500 మంది పనిచేస్తున్నారు. దీన్ని బట్టి సంఘాల దుస్థితిని అర్థం చేసుకోవచ్చు. స్వాతంత్ర్యం రాక ముందే ఏర్పడిన ఈ సంఘాలు అప్పట్లో ఆర్థిక వనరులుగా పేరుగాంచాయి. వ్యవసాయ పనులు లేని సమయంలో గ్రామీణులు ఈ సంఘాల్లో కూలి పని చేసుకుంటూ జీవనం సాగించేవారు. ఇప్పటికీ పొలం పనికి వెళ్లలేని వృద్ధులు, గృహిణులు సొసైటీల్లో పని చేస్తుంటారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్న సంఘాల అభివృద్ధిపై ప్రభుత్వం శీతకన్నేసింది. వైకాపా పాలనలోని ఈ నాలుగున్నరేళ్లలో యారం సబ్సిడీ, పావల వడ్డీ, రిబేట్, త్రిఫ్ట్ వంటి పథకాలు లబ్ధిదారులకు అందలేదు.

# గంగలో కలిసిన హామీలు



అనకాపల్లి : మాడుగుల మండలం జలాశయాలకు పెట్టింది పేరు. చుట్టూ నీటి వనరులున్నా వాటిని సద్వినియోగం చేసుకోలేక పోతున్నారు. అయిదు చిన్నతరహా జలాశయాలను పూర్తి చేయలేక 30 వేల ఎకరాల ఆయకట్టుకు పూర్తిస్థాయిలో సాగునీటిని అందించలేని దుస్థితిలో పాలకులున్నారు. ఎన్నికల ముందు మీ భూములు సస్యశ్యామలం చేసేస్తామని హామీలు ఇవ్వడం.. అధికారంలోకి వచ్చాక ఆ హామీలను గంగలో కలిపేయడం పరిపాటిగా మారిపోయింది. మాడుగుల, రావికమతం, బుచ్చెయ్యపేట మండలాల్లో 22,500 ఎకరాలకు సాగు నీరందించడానికి నిర్మించిన పెద్దేరు జలాశయం నేటికీ శివారు భూములకు నీరందించలేక పోతోంది. ఈ జలాశయం ప్రధాన కాలువ పూడికతో నిండిపోవడంతో ఆయకట్టుకు సాగునీరందడం గగనమైపోతోంది. రిజర్వాయర్ గేట్లు లీకేజీలతో ఉన్నాయి. విద్యుత్తు సౌకర్యం లేదు.. జనరేటరుతో గేట్లు ఎత్తడానికి డీజిల్ సొమ్ములు కూడా లేవు. సిబ్బందే చేతి చమురు వదిలించుకుంటున్నారు. జలాశయం స్పిల్‌వేపై 33 విద్యుద్దీపాలు వేశారు. అవి నేటికీ వెలగడం లేదు. ఎపుడైనా గేట్లు ఎత్తాల్సి వస్తే సిబ్బంది చీకటిలోనే అవస్థలు పడుతున్నారు. కాలువలు సరిగా లేక వరద నీటిని వృథాగా నదిలోకి వదిలేస్తున్నారు తప్ప సద్వినియోగం చేసుకోలేకపోతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. పెద్దేరు కుడి కాలువ నుంచి 22 కి.మీ మేర సిమెంటు లైనింగ్ చేయడానికి, ఎడమ కాలువ నిర్మించడానికి ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు రూ. 100 కోట్ల మంజూరు చేసినట్లు జీఓ తెచ్చారు. ప్రభుత్వం గద్దెనెక్కిన నాలుగేళ్ల తర్వాత ఈ జీఓ తేవడం ఎన్నికల జిమ్మిక్కుగానే స్థానికులు భావిస్తున్నారు. మంత్రికి చిత్తశుద్ధి ఉంటే సర్కారు కొలువుదీరిన తొలి ఏడాదో, రెండో సంవత్సరంలోనే పెద్దేరు ఆధునికీకరణకు పట్టుబట్టి మంజూరు చేయించేవారనే వాదన వినిపిస్తోంది. ఎన్నికలకు ఆరు నెలలు ముందు రూ.100 కోట్లు మంజూరు చేసేశాం అని చెప్పి రైతులను మభ్యపెట్టే ప్రయత్నమే తప్ప ఇందులో అధికార పార్టీనేత గొప్పమీ లేదని విపక్ష నేతలంటున్నారు. కేవలం పరిపాలన, సాంకేతిక అనుమతులే వచ్చాయి తప్ప బడ్జెట్‌లో పైసా నిధులు కేటాయించకపోవడం అనుమానాలకు తావిస్తోంది. తాటిపర్తి వద్ద తారకరామా జలశయం మూడు దశాబ్దాల కిందట శంకుస్థాపన చేశారు. నేటికీ పనులు పూర్తికాక అసంపూర్తిగానే ఉండిపోయింది. మాడుగుల, కె.జె.పురం, ముకుందపురం, కోటపాడు, వంటర్లపాలెం పరిధిలో 5 వేల ఎకరాలకు ఈ జలాశయమే ఆధారం. సగం వరకు కాలువ నిర్మించి వదిలేశారు. అందులోనూ పూడిక తేలి ఎప్పటిలా నీరంతా తాచేరులోకి పోతోంది. తొలుత రూ.4 కోట్ల అంచనాతో మొదలుపెట్టిన ఈ పనులు కాలయాపన కారణంగా రూ. 21.75 కోట్లకు అంచనా విలువ పెరిగిపోయింది. ఆ మేరకు ప్రతిపాదనలు పంపించారు. వీటికి ఎప్పుడు ఆమోదముద్ర పడుతుందో మరి..

# పట్టణ పేదలకువైద్య సేవలేవీ?




తెనాలి: వైద్య, ఆరోగ్య సేవలను పట్టణ పేదలకు చేరువ చేయాలనే ఉద్దేశంతో చేపట్టిన యూపీహెచ్‌సీ(అర్బన్ హెల్త్ కేంద్రాల) నూతన భవనాల నిర్మాణ పనులు నత్తను తలపిస్తున్నాయి. వీటిని నియోజకవర్గ కీలక నేత సిఫార్సు చేసిన గుత్తేదార్లకు ఇచ్చి తప్పు చేశామని జిల్లా ఇంజినీరింగ్ అధికారులు తలపట్టుకోవడం గమనార్హం. ఇప్పటికే ప్రారంభించిన వాటిని నిబంధనల మేరకు నిర్మించకపోవడంతో లోపాలు బయటపడ్డాయి. పగుళ్లిచ్చిన నూతన భవనాలు, రోగులకు కల్పించని వసతుల తదితరాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాల్సిన యూపీహెచ్‌సీల వైద్యులు, సిబ్బంది చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పట్టణ పేదలకు వైద్య సేవలు చేరువ చేయాలని అదనంగా జిల్లాకు 32 యూపీహెచ్‌సీల భవనాలు మంజూరు చేసింది. వీటికి కార్పొరేషన్, మున్సిపల్ అధికారులు టెండర్లు పిలిచి గుత్తేదార్లను ఎంపిక చేసి వర్క్ ఆర్డర్ ఇచ్చారు. వారు కొన్ని చోట్ల పనులు పూర్తి చేశారు. జిల్లా పాలనాధికారి గతేడాది మార్చిలో తెనాలి పాత ప్రభుత్వాసుపత్రిలోని యూపీహెచ్‌సీ భవన ప్రారంభోత్సవ సభలో మాట్లాడుతూ మరో రెండు నెలల్లో మిగిలిన మూడు భవనాలు ప్రారంభించుకుందామన్నారు. గుత్తేదారులు ఈ ఏడాది జనవరికి కూడా వాటి నిర్మాణ పనులు పూర్తి చేయకపోవడం గమనార్హం. జిల్లా ఇంజినీరింగ్ అధికారి నేత ఒత్తిడికి తలొగ్గి ఎక్కువ యూపీహెచ్‌సీ భవనాల టెండర్ పనులు ఒకే గుత్తేదారుకు ఖరారు చేశారనే విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లా ఇంజినీరింగ్ అధికారి వచ్చి వాటిని పరిశీలించారు. వాటిని వైద్యారోగ్యశాఖ మంత్రి విడదల రజిని, జిల్లా కలెక్టర్ వేణుగోపాలరెడ్డి ప్రారంభించే సమయానికి ఆ లోపాలు పైకి కనిపించకుండా మక్కు పెట్టించి చేతులు దులుపుకొన్నారు ఇంజినీరింగ్ అధికారులు. మరుగుదొడ్ల గోడలు, భవనాల శ్లాబు కింద భాగంలో చుట్టూ ఏర్పడిన పగుళ్లు మరింత పెద్ద రంధ్రాలుగా మారి వెక్కిరిస్తున్నాయి. వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్తే ప్లాన్‌నే తప్పుపట్టారు. ఈ పరిస్థితి జిల్లాలో ఏ కార్పొరేషన్, మున్సిపాలిటీలో లేదు. ఈ కేంద్రాలకు వచ్చే వృద్ధులు పడిపోకుండా ఆసరాగా ఉండటానికి స్టీలు రాడ్‌లు ఏర్పాటు చేయాల్సి ఉన్నా చేయలేదు. మాగాణి భూముల్లో నిర్మించిన కేంద్రానికి చుట్టూ మెరకగా ఎర్రమట్టి తోలించకుండా వదిలేశారు. ఓ కేంద్రం గోడ, శ్లాబు మధ్య మనుషులు లోపలికి సులభంగా వెళ్లేలా ఖాళీగా ఉండడం పై సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. ఆ భవనాల నిర్మాణ పనుల పరిశీలనకు వచ్చిన జిల్లా వైద్యాధికారులు 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ అవన్నీ సాంకేతికమైనవని ఇంజినీరింగు అధికారులే చూసుకోవాలన్నారు. వైద్యాధికారులు ఆ లోపాలను తమ దృష్టికి తీసుకురాలేదన్నారు. జిల్లాకు మంజూరైన 32 భవనాల్లో ఒక్కో దానికి రూ. 80లక్షలు నిధులు కేటాయించామన్నారు. అదనంగా అయ్యే నిధులు కేటాయించి గుంటూరు, పొన్నూరు, మంగళగిరి, తాడేపల్లి అధికారులు పూర్తి చేసి ప్రారంభించామన్నారు. తెనాలిలో మూడు తప్ప మిగిలినవి పూర్తయ్యాయన్నారు.

# వెల్లువలా విదేశీ మద్యం




విజయవాడ : హరియాణా... ఈ ఉత్తరాది రాష్ట్రం నుంచి విదేశీ మద్యాన్ని రైళ్ల ద్వారా తీసుకొచ్చి గుట్టుచప్పుడు కాకుండా రహస్యంగా దాస్తున్నారు. ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్ అయితే చాలు ఎంత ధరైనా ఇచ్చి కొనేందుకు మొగ్గు చూపుతున్నారు. ఒక్కో సీసాపై వేల రూపాయలు లాభం వేసుకున్నా హాట్‌కేకుల్లా అమ్ముడవుతున్నాయి. విదేశీ మద్యం అమ్మకాలతోనే మద్యం మాఫియా రూ.లక్షలు సంపాదిస్తోంది. విశ్రాంత సైనికోద్యోగి కనుసన్నల్లో జరుగుతున్న ఈ వ్యాపారానికి అధికార పార్టీ నేత ఒకరు వత్తాసు పలుకుతున్నారు. ఇటీవల విజయవాడ పోలీసుల తనిఖీల్లో భారీగా విదేశీ మద్యం పట్టుబడగా ప్రధాన సూత్రధారి పరారయ్యాడు. ఇతడి స్వస్థలం వేమూరు మండలం జంపని. అతడిని వదిలేయాలని సదరు అధికార పార్టీ నేత పోలీసులపై ఒత్తిడి తెస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. అధికార పార్టీ నేతల అండదండలతో మద్యం మాఫియా వ్యాపారం మూడు సీసాలు... ఆరు క్వార్టర్లుగా యథేచ్ఛగా సాగుతోంది. తీగ లాగితే కదిలిన డొంక... : విజయవాడ నగరంలో మహాత్మాగాంధీరోడ్డులోని ఒక స్టార్ హోటల్ సమీపంలో ఈ నెల మొదట్లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో వేమూరు మండలం జంపని గ్రామానికి చెందిన కోగంటి విజయసాయి దొరికాడు. ఇతని వద్ద 10 విదేశీ మద్యం సీసాలు దొరికాయి. ఇతనిని విచారించగా ఒక గోదాములో దాచి ఉంచిన 342 విదేశీ మద్యం సీసాలు వెలుగు చూశాయి. విచారణలో.. రైలులో హరియాణా నుంచి తెస్తున్నట్లు తేలింది. ఇలా తెచ్చిన మద్యాన్ని గురునానక్‌కాలనీలో ఒక ఇంట్లో దాచి ఉంచి గుట్టుచప్పుడు కాకుండా విక్రయిస్తున్నారు. భారీ లాభాలు.. : పోలీసులకు దొరికిన ఈ విదేశీ మద్యం సీసా ఒక్కోటి రూ.7 వేలు పైచిలుకే పలుకుతోంది. పట్టుబడిన 352 సీసాల విలువ రూ.25 లక్షలుగా అధికారులు తేల్చారు. ఈ సీసాలపై రకాన్ని, డిమాండ్‌ను ఒక్కోదానిపై రూ.1,000–1,600 లాభం వేసుకుని విక్రయిస్తున్నారు. ఆదాయం రూ.లక్షల్లో ఉండటంతో ఇతర రాష్ట్రాల నుంచి గుట్టుగా తెస్తున్నారు. దీనికి అధికార పార్టీ నాయకులు వత్తాసు పలుకుతున్నట్లు తెలుస్తోంది. బాక్సుల కొద్దీ అక్రమ మద్యం రైళ్లలో వస్తున్నా పోలీసులకు తెలియకపోవడం విశేషం.

# ఇంకా పరిశీలనలోనే..ఓటర్ల తుది జాబితా



నరసరావుపేట: ఓటర్ల తుది జాబితా ఈనెల 22న విడుదల చేస్తామని ఎన్నికల సంఘం ఇప్పటికే ప్రకటించింది. ఈసారైనా తప్పుల్లేని ఓటర్ల జాబితా రూపొందిస్తారా.. లేక అవే తప్పులు పునరావృతమవుతాయా? అన్న సందేహం అన్ని రాజకీయ పార్టీ నాయకుల్లో నెలకొంది. అయితే ఓటరు సవరణకు వచ్చిన దరఖాస్తులు ఇంకా పరిష్కరించాల్సినవి వేలల్లో ఉండడంతో పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈనెల 12 వరకు స్వీకరించిన ఓటర్ల దరఖాస్తులను ప్రజల నుంచి స్వీకరించారు. ఇవి సవరణలు చేసి 22న విడుదల చేసే జాబితాలో పేర్లను చేరుస్తారు. అయితే ఇప్పటి వరకు సవరించాల్సిన ఫారం–6, ఫారం–7, ఫారం–8 దరఖాస్తుల సంఖ్య 12,601 వరకు ఉన్నాయి. సంక్రాంతి సందర్భంగా ఈనెల 13, 14, 15, 16 నాలుగు రోజులు సెలవులు రావడంతో ఇంకా 6 రోజులు మాత్రమే బీఎల్వోలకు ఉంది. ఈ తక్కువ సమయంలో దరఖాస్తులను ఎంత వరకు సవరిస్తారనేది పెద్ద ప్రశ్నగా ఉందని రాజకీయ పార్టీ నేతలు పేర్కొంటున్నారు. వినుకొండ నియోజకవర్గంలో కుప్పలు తెప్పలుగా డబుల్ ఎంట్రీలు ఉన్నాయని, వాటిని తొలగించాలని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని తెదేపా జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు ఇటీవల జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అయినా వినుకొండ నియోజకవర్గంలో డబుల్ ఎంట్రీలు, మృతుల వివరాలు జాబితాలో కనిపిస్తున్నాయి. అంతేకాకుండా బీఎల్వోలుగా సచివాలయ ఉద్యోగులు ఉండడం వారంతా మొదటిసారిగా ఈ ఓటర్ల జాబితా సవరణలు చేయడం కూడా మరో కారణంగా చెబుతున్నారు. జనవరి 22న విడుదల చేసే తుది జాబితాలో ఎటువంటి తప్పులు ఉండకూడదని ప్రతిపక్షాలు పట్టుపడుతున్నాయి. ఎక్కడెక్కడ దొంగ ఓట్లు ఉన్నాయి? డబుల్ ఎంట్రీలు, మృతుల జాబితా.. ఇలా అన్నింటినీ ఆధారాలతో ఇప్పటికే అధికారులకు అందజేశారు. కనీసం తుది జాబితాలోనైనా ఎటువంటి తప్పులు లేకుండా ఉండాలని కోరుతున్నారు.

# 61వేల కార్డులకు సరకులు అందేనా..?



కాకినాడ:కాకినాడ జిల్లాలో జనవరి నెలకు సంబంధించి ఇంకా 61,371 బియ్యంకార్డులకు సరకులు అందలేదు. వీటి పంపిణీకి ఒక్కరోజే గడువు ఇచ్చారు. ఈ నెల 1 నుంచి 17 వరకు ఎండీయూ వాహనాల ద్వారా పేదలకు రేషన్ పంపిణీ చేపట్టారు. ఈసారి ప్రత్యేకంగా పంపిణీ పాయింట్లను నిర్దేశించారు. దీన్ని ట్రాకింగ్ చేశారు. యాప్‌లో నమోదు చేసినా, కొందరు ఎండీయూ ఆపరేటర్ల నిర్వాహకంతో చాలాచోట్ల పేదలకు సరకులు ఇవ్వలేదు. దీనిపై ప్రజల నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేకత రావడంతో జిల్లా అధికారుల అభ్యర్థన మేరకు పంపిణీ గడువును ఒకరోజు పెంచారు. బుధవారం రాత్రితో పంపిణీ గడువు ముగిసినప్పటికీ, గురువారం రాత్రి వరకు బట్వాడాకు అవకాశం కల్పించారు. దీనిపై అధికారులు పూర్తిస్థాయిలో దృష్టిసారించకపోతే ఈ నెలా పేదలు రాయితీ సరకులను నష్టపోవాల్సి వస్తుంది. ఉదయం 7 గంటల నుంచి వాలంటీర్ల పర్యవేక్షణలో సరకుల పంపిణీ జరిగాల్సి ఉన్నా.. సక్రమంగా చేపట్టలేదు. ఉదయం 11 గంటల వరకు కొన్ని ఎండీయూ వాహనాలు పంపిణీ పాయింట్లకు చేరని పరిస్థితి ఉంది. దీంతో చాలాచోట్ల పేదలకు సరకులు దక్కలేదు. జనవరి నెలకు సంబంధించి 6,53,715 కార్డులకు బియ్యం, కందిపప్పు, పంచదార, గోధుమ పిండి మంజూరు చేశారు. రాత్రి 8 గంటలకు 5,92,344 కార్డులకే సరకులు అందాయి. ఇంకా 61,371 కార్డులకు సరకులు ఇవ్వాలి. కేవలం 90.61 శాతం కార్డులకే సరకులు ఇచ్చారు. గురవారం ఒక్కరోజైనా అధికార యంత్రాంగం పంపిణీపై క్షేత్రస్థాయి పర్యవేక్షణ చేయకపోతే పేదలు నష్టపోవాల్సి వస్తుంది.

# తీర్మాణాలు సరే.. అమలేదీ?




అనంత :ఉమ్మడి అనంత జిల్లా అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాల్సిన జడ్పీ వివిధ కారణాలతో పరిపాలన పట్టు తప్పింది. ప్రతిపక్షం లేకపోవడం, అధికార పార్టీ ప్రజాప్రతినిధుల మధ్య విభేదాలతో అభివృద్ధి తీసికట్టుగా మారుతోంది. మొత్తం 63 మంది జడ్పీటీసీ సభ్యులు కాగా.. అందులో 61 మంది వైకాపాకు చెందిన వారే కావడం గమనార్హం. ఒకరు తెదేపా, మరొకరు స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందారు. పరిపాలనలో తనదైన ముద్ర కనిపిస్తుందని అందరూ అనుకున్నా పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. జడ్పీకి ప్రత్యేకంగా నిధులు తెప్పించి గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాల్సిన ప్రజాప్రతినిధులు ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారు. కేవలం ఆర్థిక సంఘం, సాధారణ నిధుల మినహాయిస్తే ప్రభుత్వం నుంచి ప్రత్యేకంగా ఎలాంటి నిధులు రావడం లేదు. జడ్పీ సమావేశాల్లో చేసిన తీర్మానాలు కూడా అమలు కావడం లేదు. అధికార పార్టీకి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎక్కువమంది ఉన్నా.. జడ్పీ ప్రగతిపై ఎవరూ పట్టించుకున్న దాఖలాలు కనిపించలేదు. పరిపాలనలో జోక్యం చేసుకుంటూ పెత్తనం చెలాయిస్తున్నారే తప్పా చేసిందేమి లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రెండేళ్ల జడ్పీ పాలనలో పలు తీర్మానాలు చేసినా కార్యరూపం దాల్చలేదు. ప్రతిపక్ష సభ్యులు లేకపోవడంతో సర్వసభ్య, స్థాయి సంఘ సమావేశాలు చప్పగా సాగుతున్నాయి. ఎలాంటి చర్చ లేకుండా మమ అనిపిస్తున్నారు. అడపాదడపా కొందరు సమస్యలపై గళమెత్తుతున్నా.. ఎలాంటి పరిష్కారం చూపలేకపోతున్నారు. నేడు బుధవారం జడ్పీ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నారు. గ్రామీణ ప్రజలకు రక్షిత తాగునీరు అందించడానికి ప్లాంట్లు ఏర్పాటు చేయాలని 2022లో తీర్మానం చేశారు. ఉమ్మడి జిల్లాలో మొత్తం 80 ఆర్ఓ ప్లాంట్లు అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు. ఇందుకు రూ.7.02 కోట్లు ఖర్చవుతుందని అంచనాలు సిద్ధం చేసి టెండర్లు పిలిచారు. ఒక్కో ప్లాంటుకు రూ.3 లక్షల నుంచి 5 లక్షల వరకు వ్యయం అవుతుందని 15వ ఆర్థిక సంఘం, బీఆర్‌జీఎఫ్ నిధులు కేటాయించారు. ఈ ప్రక్రియ టెండర్ల దశలోనే ఉండటం గమనార్హం. కళ్యాణదుర్గం మండలానికి రూ.27 లక్షల విలువైన పనులు మంజూరు కాగా ఇప్పటి వరకు ఒక్కటీ పూర్తి కాలేదు. తొమ్మిది కల్వర్టుల నిర్మాణానికి టెండర్లు పిలిచినా ఎవరూ ముందుకురాలేదు. రాజకీయ విభేదాలతో నిర్మాణాలు పూర్తిగా ఆగిపోయాయి. మౌక్తికాపురం–ఎగువపల్లి రహదారిలో ప్రతిపాదించిన కల్వర్టు నిర్మాణం ప్రతిపాదనల దశలోనే ఉంది.

# తప్పుల్లేని తుది ఓటర్ల జాబితా విడుదల చేయాలి




చిత్తూరు: తప్పులు లేని తుది ఓటరు జాబితా విడుదలకు చర్యలు చేపట్టాలని జిల్లా ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ పోలా భాస్కర్ ఆదేశించారు. జిల్లా అధికారులు, ఈఆర్‌వోలు, ఇతర అధికారులతో కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. ఫారం–6,7,8కు సంబంధించి అన్ని రికార్డులు భద్రపరచాలన్నారు. ఫిర్యాదు దరఖాస్తులపై చేపట్టిన చర్యల వివరాల్ని సదరు దరఖాస్తుదారుడికి సమాచారం ఇవ్వాలన్నారు. ఓటరు జాబితా ప్రింటింగ్‌కు ఏర్పాట్లు చేసుకోవాలని, రాజకీయ పార్టీలకు ఓటరు జాబితా హార్డ్ కాపీ ఇవ్వాలని ఆదేశించారు. ఈ నెల 22న అధికారులు సమావేశాల్ని ఏర్పాటుచేసి తుది ఓటరు జాబితా ప్రకటించాలన్నారు. కలెక్టర్ షన్మోహన్, జేసీ శ్రీనివాసులు, డీఆర్‌వో రాజశేఖర్ పాల్గొన్నారు. ఓటరు జాబితా సవరణలో భాగంగా ఫారం–6, ఫారం–7, ఫారం–8 దరఖాస్తుల విచారణ ప్రక్రియ పూర్తయిందని డీఆర్వో రాజశేఖర్ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటర్లు ఒకే చోట 1,400 మందికి పైగా ఉంటే మరో పోలింగ్ కేంద్రానికి ప్రతిపాదనలు పంపుతామని, ఈ నెల 22న తుది ఓటరు జాబితా విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు భాస్కర్, పరదేశి, సురేంద్రకుమార్, ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

# సాగుతున్న.. తిరుపతి-చెన్నై హైవే పనులు




పుత్తూరు:తిరుపతి–చెన్నై జాతీయ రహదారి పెండింగ్ పనులు చూస్తే నత్తలు నవ్వుతున్నాయి. గతేడాది జులైలో తిరుపతి–చెన్నై హైవే పనులు ప్రారంభించారు. గతేడాది జులైలో పనులు ప్రారంభించారు. పనులు నేడు మందకొడిగా సాగుతున్నాయి. గుత్తేదారు ఆలస్యం చేసుండటంతో వాహన చోదకులు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారు. ఆరు నెలలు గడుస్తున్నా నేటికీ అవి పూర్తి కాలేదు.. అసలు వీటిని ఎప్పటికి పూర్తిచేస్తారనేది దేవదేవుడికే ఎరుక. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా 2008లో భూసేకరణ చేపట్టారు. చంద్రగిరి సమీపంలోని కాలూరు క్రాస్ నుంచి చెన్నై వరకు 166 కిమీ మేర రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని 2009లో టెండర్లు పిలిచారు. ఆ పనులను ట్రాన్స్‌ట్రాయ్ గుత్తేదారు సంస్థ దక్కించుకుంది. 2010 జులై 12న అగ్రిమెంట్ చేసుకున్నారు. 2011 ఏప్రిల్ 7న పనులు ప్రారంభించారు. 2013 అక్టోబరు 2 నాటికి పూర్తి చేయాలనేది లక్ష్యం. రోడ్డు నిర్మాణానికి మొత్తం వ్యయం రూ.571 కోట్లు. ఈ మేరకు 2011లో పనులు ప్రారంభమయ్యాయి. గుత్తేదారు 2013 నాటికి పనులు పూర్తి చేయాల్సి ఉన్నా అడుగు ముందుకు పడలేదు. అప్పట్లో ఆగిపోయిన పనులు ఎట్టకేలకు ప్రస్తుతం గతేడాది జులైలో పనులు ప్రారంభించారు. పనులు నేడు మందకొడిగా సాగుతున్నాయి. గుత్తేదారు ఆలస్యం చేసుండటంతో వాహన చోదకులు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారు. పెండింగ్ పనులివే.. చంద్రగిరి సమీప కాలూరు క్రాస్ వద్ద బ్రిడ్జి నిర్మాణం, కేఎల్ఎం ఆస్పత్రి సమీప రైల్వే వంతెన, వడమాలపేట మండలం పాదిరేడు వద్ద వంతెన నిర్మాణం, పుత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని గోవిందపాళెం వద్ద పనులు అలానే ఉన్నాయి. గాజులమండ్యం, వడమాలపేట వద్ద రోడ్డు పనులు ఆగిపోయాయి. వీటిని పూర్తిచేసేందుకు రూ.121కోట్లు విడుదల చేశారు. ఆయా పనులను20శాతం తక్కువకు ఓ గుత్తేదారు సంస్థ దక్కించుకుని ప్రారంభించింది. ప్రస్తుతం వడమాలపేట మండలం పాదిరేడు వద్ద ప్రారంభించింది. ఇప్పటికి ఆరు నెలలు గడిచినా పూర్తి కాలేదు. పాదిరేడు వద్ద వంతెన, స్థానిక టోల్‌గేట్ వద్ద వంతెనల నిర్మాణం పూర్తి చేశారు. కాలూరు క్రాస్, కేఎల్ఎం ఆస్పత్రి వద్ద వంతెన పనులు తాజాగా ప్రారంభించడం గమనార్హం. తిరుపతి–చెన్నై హైవే పనులు ఆలస్యం అవుతుండటంతో ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. త్వరితగతిన పూర్తిచేసేలా అధికారులు చొరవ చూపాల్సి ఉంది.

# ప్రమాదం చెంతన.. పెన్నానది వంతెన



పెనుకొండ :మూడు దశాబ్దాల క్రితం పెన్నానదిపై నిర్మించిన వంతెన ప్రస్తుతం ఇనుప చువ్వలు తేలి, రక్షణ స్తంభాలు విరిగిపోయి ప్రమాదకరంగా మారింది. ఈ మార్గంలో కర్ణాటకలోని తుమకూరు, మంగళూరు, ధర్మస్థలం వెళ్లే వాహనాలు ఎక్కువగా ప్రయాణిస్తుంటాయి. రోజూ దాదాపు వెయ్యికిపైగా వాహనాలు
ఈ మార్గంలో ప్రయాణిస్తుంటాయి.
గతేడాది నవంబరు 27న ఈ వంతెనపై ఇనుపచువ్వలు తప్పించే క్రమంలో మినీబస్సు అదుపుతప్పి రక్షణ వంతెనను ఢీకొంది. ఇనుప చువ్వలు టైర్లకు గుచ్చుకొని తరచూ వాహనాలు పంక్చరవడం వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ మార్గంలో ప్రయాణిస్తుంటాయి. గతేడాది నవంబరు 27న ఈ వంతెనపై ఇనుపచువ్వలు ఈ విషయంపై ఆర్అండ్‌బీ డీఈ నాగరాజు మాట్లాడుతూ ప్రస్తుతం మడకశిర రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయని, త్వరలోనే వంతెనపై తారురోడ్డు వేయిస్తామన్నారు. రక్షణ స్తంభాలు మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

## అకస్మాత్తుగా స్మోకింగ్ మానేస్తే..
# మీ శరీరంలో జరిగే మార్పులివే..

మద్యపానం, ధూమపానం ఆరోగ్యానికి హానికరం. ఈ విషయం అందరికీ తెలుసు. మనం వినోదం కోసం చూసే సినిమా మొదట్లో కూడా ఈ అడ్వర్టైజ్ మెంట్ నే వేస్తారు. అంతెందుకు సిగరెట్ పెట్టెపై కూడా ఇదే రాసి ఉంటుంది. కానీ.. చాలామంది స్మోకింగ్ ను మానలేరు. ఒక్కసారి అలవాటైందా.. దాని పరిధి అంతకంతకూ పెరుగుతుందే తప్ప.. తగ్గదు. ఒత్తిడి తగ్గడానికి సిగరెట్ తాగుతున్నాం అంటారు. నిజానికి సిగరెట్ స్మోకింగ్ కూడా ఒక వ్యసనమే. దీనివల్ల ఆరోగ్యం పాడవుతుందే తప్ప.. బాగుపడేదేం ఉండదు. ఈ విషయం సిగరెట్ తాగేవారందరికీ తెలిసిందే. అయినా కాని దానిని మానలేరు. పొగతాగేవారికే కాదు.. పీల్చేవారికి కూడా ఆరోగ్య సమస్యలు వస్తాయి. ఒకవేళ మీరు ఉన్నట్టుండి సిగరెట్ మానేస్తే మీ శరీరంలో ఎలాంటి మార్పులొస్తాయో తెలుసుకుందాం. సిగరెట్ స్మోకింగ్ మానేయడం అంత ఈజీ కాదు. ప్రతిరోజూ సిగరెట్ కాల్చే అలవాటున్నవారు ఒక్కరోజు మానేస్తేనే.. ఆకలి, అలసట, తలనొప్పి, నిద్రలేమి, దగ్గు, మలబద్ధకం వంటి తాత్కాలిక సమస్యలు ఎదురవుతాయి. సిగరెట్ తాగడం వల్ల.. గుండె, హార్మోన్లు, జీవక్రియ, మెదడు సహా.. శరీరంలోని అనేక భాగాలు ప్రభావితమవుతాయి. ఈ రోజులలో కేవలం పురుషులే కాదు.. మహిళలు కూడా సిగరెట్ కు బానిసలయ్యారు. సిగరెట్ మానేయడం వల్ల వచ్చే సమస్యలు లైఫ్ టైమ్ ఉండవంటున్నారు నిపుణులు. 2-3 వారాల పాటు సిగరెట్ మానేయడంతో ఆకలి, అలసట, తలనొప్పి, నిద్రలేమి, దగ్గు, మలబద్ధకం వంటి తాత్కాలిక సమస్యలు ఉంటాయి. సిగరెట్ మానేశాక.. దానికి మళ్లీ బానిసలవ్వకుండా ఉండాలంటే.. నిపుణుల సలహా మేరకు నికోటిన్ రీప్లేస్ మెంట్ థెరపీ మందులను వాడొచ్చు. సిగరెట్ తాగడం మానేశాక.. మళ్లీ దానిపై మనసు మళ్లితే ఆ కోరిక 15-20 నిమిషాలు మాత్రమే ఉంటుంది. ఈ సమయంలో పాటలు వినడం, వీడియోలు చూడటం, పనిలో నిమగ్నమవ్వడం, ఫ్రెండ్స్ లేదా ఫ్యామిలీతో మాట్లాడటం వంటివి చేయాలి. అంటే మిమ్మల్ని మీరు బిజీగా



ఉంచుకోవాలి. మీరు సిగరెట్ స్మోకింగ్ మానేస్తే.. ఎంత సమయానికి ఏయే మార్పులొస్తాయో చూద్దాం..

- 20 నిమిషాల పాటు సిగరెట్ మానేస్తే.. బీపీ, హార్ట్ బీట్ బాగుంటుంది. రక్తప్రసరణ కూడా మెరుగవుతుంది.
- 8 గంటలపాటు సిగరెట్ మానేస్తే.. రక్తంలో నికోటిన్, కార్బన్ మోనాక్సైడ్ స్థాయిలు సగానికి తగ్గుతాయి.
- 12 గంటలు సిగరెట్ తాగకపోతే.. రక్తంలో కార్బన్ మోనాక్సైడ్ స్థాయిలు సాధారణ స్థితికి వచ్చేస్తాయి.
- 24 గంటలు మానేస్తే.. కార్బన్ మోనాక్సైడ్ కరిగి.. దగ్గు ద్వారా గొంతు నుంచి వెళ్లిపోతాయి.
- 72 గంటలు మానేస్తే.. ఊపిరితిత్తులు మరింత గాలిని పంపిస్తాయి. శ్వాసతీసుకోవడంలో ఇబ్బందులు తగ్గుతాయి.
- 1-2 వారాలపాటు సిగరెట్ మానేస్తే.. ఊపిరితిత్తుల పనితీరుతో పాటు రక్తప్రసరణ మెరుగుపడుతుంది.
- 1 నెల మానేస్తే.. రక్తప్రసరణ మెరుగ్గా జరుగుతుంది. చర్మాన్ని పోషిస్తుంది. ముడతలు కూడా తగ్గుతాయి.
- 15 సంవత్సరాలు సిగరెట్ కు దూరంగా ఉంటే.. గుండెపోటు వచ్చే ప్రమాదం క్రమంగా తగ్గుతుంది.

## గృహ రుణాలపై భారీగా వడ్డీ రేట్ల పెంపు
# అన్ని బ్యాంకులదీ అదే దారి..

భారతదేశంలో సొంతింటి కలను నిజం చేసుకోవాలనుకునే వారికి బ్యాంకులు షాకిచ్చాయి. దేశంలోని అనేక బ్యాంకులు జనవరి 2024లో తమ రుణ రేట్లను సర్దుబాటు చేశాయి. ప్రత్యేకంగా మార్జినల్ కాస్ట్-బేస్డ్ లెండింగ్ రేట్లను సవరించడంతో వడ్డీ రేట్లు తగ్గాయి. ఇంచుమించు అన్ని బ్యాంకులు తక్కువ వడ్డీకే గృహ రుణాలను అందిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఏయే బ్యాంకులు ఎంత శాతం వడ్డీకు రుణాలిస్తున్నాయో? ఓసారి తెలుసుకుందాం. ఐసీఐసీఐ బ్యాంక్ వెబ్‌సైట్ ప్రకారం జనవరి 1 నుంచి దాని ఎంసీఎల్ఆర్ రేటును 10 బేసిస్ పాయింట్లు పెంచింది. ఓవర్‌నైట్ రేటు మునుపటి 8.5 శాతం నుంచి 8.6 శాతానికి సర్దుబాటు చేశారు. ఒక నెల ఎంసీఎల్ఆర్ ఆధారిత రుణ రేటు మునుపటి 8.5 శాతంతో పోలిస్తే ఇప్పుడు 8.6 శాతం వద్ద ఉంది. అదనంగా మూడు నెలల రేటు 8.55 శాతం నుంచి 8.65 శాతానికి సవరించారు. ఆరు నెలల రేటు 8.90 శాతం నుంచి 9 శాతానికి, ఒక సంవత్సరం రేటు మునుపటి 9 శాతం నుంచి 9.10% వద్ద ఉంది. పీఎన్‌బీ వెబ్‌సైట్ ప్రకారం జనవరి 1 నుంచి బ్యాంక్ తన రుణ రేట్లను కొద్దిగా పెంచింది. ఓవర్‌నైట్ రేటు ఇప్పుడు 8.25 శాతం నుంచి ఒక నెల రేటు 8.30 శాతానికి పెంచింది. మూడు నెలల రేటు 8.40 శాతం, ఆరు నెలల రేటు 8.60 శాతం, ఒక సంవత్సరం రేటు 8.70 శాతానికి చేరింది. యస్ బ్యాంక్ వెబ్‌సైట్‌లోని సమాచారం ప్రకారం కొత్త రేట్లు జనవరి 1 నుంచి అమలులోకి వస్తాయి. ఓవర్‌నైట్ రేటు 9.2 శాతం ఉండగా ఒక నెలకు ఎంసీఎల్ఆర్ ఆధారిత రుణ రేటు 9.45 శాతంగా ఉంది. మూడు నెలల రేటు 10 శాతం, ఆరు నెలల రేటు 10.25 శాతం, ఒక సంవత్సరం రేటు 10.50 శాతంగా ఉంది. బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్‌లోని సమాచారం ప్రకారం బ్యాంక్ ఓవర్‌నైట్ పదవీకాలంలో 5 బేసిస్ పాయింట్లు పెరిగింది. ఇది జనవరి 1 నుండి అమలులోకి వచ్చింది. ఓవర్‌నైట్ రేటు ఇప్పుడు 8 శాతానికి చేరింది. ఒక నెలకు




ఎంసీఎల్ఆర్ ఆధారిత రుణ రేటు 8.25 శాతం కాగా, మూడు నెలల రేటు 8.40 శాతం, ఆరు నెలల రేటు 8.60 శాతం, ఒక సంవత్సరం రేటు 8.80 శాతంగా ఉంది. బ్యాంక్ ఆఫ్ బరోడా జనవరి 12 నుంచి తన ఎంసీఎల్ఆర్‌ను సర్దుబాటు చేసింది. ఓవర్‌నైట్ ఎంసీఎల్ఆర్ మునుపటి 8 శాతం నుంచి 8.5 శాతానికి పెరిగింది. ఒక నెల ఎంసీఎల్ఆర్ 8.3 శాతం వద్ద మారలేదు. అయితే మూడు నెలల ఎంసీఎల్ఆర్ కూడా 8.4 శాతం వద్ద స్థిరంగా ఉంది. ఆరు నెలల ఎంసీఎల్ఆర్ మునుపటి 8.55 శాతం నుంచి 5 బేసిస్ పాయింట్లు స్వల్పంగా పెరిగి 8.60 శాతానికి చేరుకుంది. ఒక సంవత్సరం ఎంసీఎల్ఆర్ ఇప్పుడు 8.80 శాతానికి చేరుకుంది. కెనరా బ్యాంక్ కూడా జనవరి 2024 నుంచి వివిధ కాలాల్లో బ్యాంక్ తన రుణ రేట్లను 5 బేసిస్ పాయింట్లు పెంచింది. ఓవర్‌నైట్ రేటు 8 శాతం నుంచి 8.05 శాతానికి పెరిగింది. ఒక నెల రేటు ఇప్పుడు 8.1 శాతం నుంచి 8.15 శాతానికి పెరిగింది. అలాగే మూడు నెలల రేటు 8.20 శాతం నుంచి నుండి 8.25 శాతానికి పెరిగింది. ఆరు నెలల రేటు 8.55 శాతం నుంచి 8.60 శాతానికి పెరిగింది. అలాగే ఒక సంవత్సరం రేటు ఇప్పుడు 8.75 శాతం నుంచి 8.80 శాతానికి పెరిగింది. రెండేళ్ల రేటు 9.10 శాతానికి పెరిగింది.

## ప్రతి సెకన్‌కు రూ.3,14,618 విలువైన
# ముడి చమురును కొంటున్న భారత్




పెట్రోల్, డీజిల్ కాకుండా గ్యాస్ కోసం భారతదేశం ఎంత చెల్లిస్తుందో తెలుసా .. భారత ప్రభుత్వం దిగుమతి బిల్లుల్లో ముడి చమురు, సహజ వాయువు అత్యధిక వాటాను కలిగి ఉన్నాయి. సరళ భాషలో చెప్పాలంటే.. ముడి చమురు, సహజ వాయువు కోసం ప్రభుత్వం ప్రతి సెకనుకు రూ. 3,14,618 బిల్లు చెల్లిస్తుంది. ఈ డేటా పెట్రోలియం ప్లానింగ్ అండ్ అనాలిసిస్ సెల్‌కి సంబంధించినది. ఇది పెట్రోలియం మంత్రిత్వ శాఖకు చెందిన విభాగం. వాస్తవానికి, ప్రభుత్వం ఈ ఏజెన్సీ దేశంలోని ముడి చమురు, సహజ వాయువు దిగుమతి విలువ, బిల్లు గురించి సమాచారాన్ని అందించింది. ఈ సమాచారం ఏప్రిల్ 2023 నుండి డిసెంబర్ 2023 వరకు అంటే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మూడు త్రైమాసికాలు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-డిసెంబర్ మధ్యకాలంలో భారతదేశ చమురు, గ్యాస్ దిగుమతి బిల్లు సంవత్సరానికి 21 శాతం క్షీణతను చూసింది. ముడి చమురు ధరల తగ్గుదల కారణంగా ఈ కాలంలో మొత్తం బిల్లు 89.9 బిలియన్ డాలర్లు అంటే రూ.7.47 లక్షల కోట్లు. ఈ బిల్లును ఒక్క సెకను ఆధారంగా లెక్కిస్తే రూ.3,14,618 వస్తుంది. పెట్రోలియం ప్లానింగ్ అండ్ అనాలిసిస్ సెల్ (%ఞ్రాూజ%) తాజా డేటా ప్రకారం.. భారతదేశం ముడి చమురు దిగుమతులు డిసెంబర్ వరకు 172.9 మిలియన్ టన్నులకు కొద్దిగా పెరిగాయి. ఇది 2022-23 ఆర్థిక సంవత్సరంలో అదే కాలంలో కొనుగోలు చేసిన 172.3 మిలియన్ టన్నుల కంటే కొంచెం ఎక్కువ. 2023 ఆర్థిక సంవత్సరంలో.. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం తర్వాత ముడి చమురు ధరలు రికార్డు స్థాయిలో బ్యారెల్‌కు 130 డాలర్లకు చేరుకున్నాయి. దీనికి ప్రధాన కారణం యుద్ధం కారణంగా సరఫరా తక్కువగా ఉ ండటం. అయితే, గల్ఫ్ దేశాల బ్రెంట్ క్రూడ్, అమెరికన్ క్రూడ్ ఆయిల్ వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ 2023లో 10 శాతానికి పైగా క్షీణించాయి. 2020 నుండి సంవత్సరం చివరిలో వాటి కనిష్ట స్థాయికి చేరుకున్నాయి. జనవరిలో ఇప్పటివరకు భారతీయ ముడి చమురు బాస్కెట్ బ్యారెల్‌కు సగటున 77.85డాలర్లు ఉండగా, ఏప్రిల్ 2023లో ఇది బ్యారెల్‌కు 83.76డాలర్లుగా ఉంది. అంటే అప్పటి నుండి భారతీయ బాస్కెట్ 7 శాతానికి పైగా చౌకగా మారింది. డిసెంబర్ చివరి నాటికి, దిగుమతి చేసుకున్న ముడి చమురుపై భారతదేశం ఆధారపడటం 87.5 శాతానికి పెరిగింది. ఇది గత ఏడాది ఇదే కాలంలో 87 శాతం కంటే స్వల్పంగా ఎక్కువ. డిసెంబర్‌లో భారతదేశం ముడి చమురు దిగుమతి పరిమాణం 19.6 మిలియన్ టన్నులుగా ఉంది. ఇది గత ఏడాది ఇదే నెలలో దిగుమతి చేసుకున్న 19.8 మిలియన్ టన్నుల కంటే కొంచెం తక్కువ. దీని తర్వాత నవంబర్‌లో 2 శాతం తగ్గింది. డిసెంబరులో లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ (%ుూచీ+%) దిగుమతులు కూడా సంవత్సరానికి 12.1 శాతం పెరిగి 2,393 మిలియన్ మెట్రిక్ స్టాండర్డ్ క్యూబిక్ మీటర్ల (%వీవీూజవీ%)కి చేరుకున్నాయి. ఏప్రిల్-డిసెంబర్ కాలంలో మొత్తం 22,856 %వీవీూజవీ% దిగుమతి అయ్యాయి, ఇది గతేడాది కంటే 14.2 శాతం ఎక్కువ. డిసెంబర్‌లో ఎల్ఎన్‌జి దిగుమతులు ఎక్కువగా ఉన్నప్పటికీ, విలువ 1.1 బిలియన్ డాలర్ల వద్ద స్థిరంగా ఉంది. ఏప్రిల్-డిసెంబర్‌లో మొత్తం దిగుమతి విలువ 2023 ఆర్థిక సంవత్సరం అదే కాలంలో 13.7 బిలియన్ డాలర్ల నుండి 9.9 బిలియన్ డాలర్లకు పడిపోయింది.

## మరో కొత్త డిపాజిట్ స్కీమ్ లాంచ్
# చేసిన బీఓబీ.. నమ్మలేని వడ్డీ రేటు మీ సొంతం




కష్టపడి సంపాదించిన సొమ్ముకు మంచి రాబడి కోసం వివిధ పెట్టుబడి పథకాల్లో పెట్టుబడి పెడుతూ ఉంటారు. ఇలాంటి పథకాల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఎక్కువ ప్రజాదరణ పొందాయి. 2022 నుంచి ఆర్‌బీఐ తీసుకుంటున్న చర్యల కారణంగా అన్ని బ్యాంకులు ఎఫ్‌డీలపై వడ్డీ రేట్లను పెంచాయి. అయితే గత నాలుగు త్రైమాసికాల నుంచి ఆర్‌బీఐ రెపో రేటునుయథాతథంగా ఉంచడంతో వడ్డీ రేట్ల పెంపునకు బ్రేక్ పడింది. కొన్ని రకాల బ్యాంకులు మాత్రం వినియోగదారులకు ఆకట్టుకో వడానికి ప్రత్యేక వడ్డీ రేట్లు అందిస్తున్నాయి. తాజాగా బ్యాంక్ ఆఫ్ బరోడా బాబ్ 360 డిపాజిట్ స్కీమ్‌ను ప్రారంభించింది. ఇది 360 రోజులకు సంవత్సరానికి వర్తిస్తుంది. బ్యాంక్ ఆఫ్ బరోడా తీసుకొచ్చిన కొత్త పథకం గురించి వివరాలను తెలుసుకుందాం. బ్యాంక్ ఆఫ్ బరోడా తీసుకొచ్చిన 360 డిపాజిట్ స్కీమ్ 7.60 శాతం వరకు వడ్డీ రేట్లను అందిస్తుంది. ఈ ప్రత్యేక స్వల్పకాలిక రిటైల్ డిపాజిట్ స్కీమ్ ఇందులో సీనియర్ సిటిజన్‌లకు సంవత్సరానికి 0.50 శాతం ఉ ంటుంది. ముఖ్యంగా ఈ డిపాజిట్లు రూ.2 కోట్ల వరకూ ఈ వడ్డీ రేటు వర్తిస్తుంది. బ్యాంక్ ఆఫ్ బరోడా తాజా చర్యలు బ్యాంకు స్వల్పకాలిక రిటైల్ టర్మ్ డిపాజిట్లలో వాటాను పెంచడానికి,. దాని డిపాజిట్ల వ్యయాన్ని సమర్థవంతంగా నిర్వహించడానికి సాయం చేస్తుందని నిపుణుల వాదన. బ్యాంక్ ఆఫ్ బరోడాకు సంబంధించిన ప్రస్తుత, కొత్త కస్టమర్‌లు భారతదేశంలోని ఏదైనా బ్యాంకు శాఖల ద్వారా బాబ్ 360ని తెరవవచ్చు. అదే సమయంలో బ్యాంక్ నెట్ బ్యాంకింగ్ (బాబ్ వరల్డ్ ఇంటర్నెట్) ప్లాట్‌ఫారమ్ ద్వారా ఆన్‌లైన్ ఎఫ్‌డీను కూడా తెరవవచ్చు. ఇప్పటికే ఉన్న కస్టమర్లు మొబైల్ యాప్ (బాబ్ వరల్డ్) ద్వారా ఆన్‌లైన్ ఎఫ్‌డీని కూడా తెరవవచ్చని బ్యాంక్ ఆఫ్ బరోడా తెలిపింది. గత నెలలో బ్యాంక్ ఆఫ్ బరోడా రుణదాత దేశీయ రిటైల్ టర్మ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను ఎన్‌ఆర్ఓ టర్మ్ డిపాజిట్లతో సహా వివిధ మెచ్యూరిటీ బకెట్లపై 10 బేసిస్ పాయింట్ల నుంచి 125 బేసిస్ పాయింట్ల వరకు పెంచుతున్నట్లు ప్రకటించింది. ఏడు రోజుల నుంచి 14 రోజుల మధ్య మెచ్యూరయ్యే రిటైల్ టర్మ్ డిపాజిట్ల కోసం, బ్యాంక్ ఆఫ్ బరోడా 4.25 శాతం నుంచి వడ్డీ రేట్లను అందిస్తుంది. ఏడు రోజుల నుంచి 14 రోజుల వరకూ సాధారణ ప్రజలకు 4.25 శాతం, సీనియర్ సిటిజన్లకు 4.75శాతం వడ్డీ రేటును అందిస్తుంది. 15 రోజుల నుంచి 45 రోజుల వరకూ 4.50 శాతం, 5.00 శాతం అందిస్తారు. 46 రోజుల నుంచి 90 రోజుల వరకూ సాధారణ ప్రజలకు 5.50 శాతం, 6 శాతం వడ్డీ రేటును అందిస్తున్నారు. 91 రోజుల నుంచి 180 రోజుల వరకూ 5.60 శాతం, 6.10 శాతం వడ్డీ రేటును అందిస్తుంది. 181 రోజుల నుంచి 210 రోజుల వరకూ 5.75 శాతం నుంచి 6.25 శాతం వడ్డీను అందిస్తుంది 211 రోజుల నుంచి 270 రోజుల వరకూ 6.15 శాతం నుంచి 6.65 శాతం వరకూ వడ్డీ రేటును అందిస్తుంది. 271 రోజుల నుంచి సంవత్సరం కంటే తక్కువ వ్యవధికి 6.25 శాతం నుంచి 6.75 శాతం వడ్డీ రేటును అందిస్తుంది.

## దాడులు, ప్రతిదాడులతో అట్టుడుకుతున్న పశ్చిమాసియా..
# ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్న ప్రజలు


దాడులు, ప్రతిదాడులతో పశ్చిమాసియా అట్టుడుకుతున్నది. పలు దేశాల్లో నిత్యం బాంబుల మోత మోగుతుండటంతో ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారు. హమాస్-ఇజ్రాయెల్ యుద్ధంతో మొదలైన ఉద్రిక్తతలు.. తాజాగా ఇతర దేశాలకూ విస్తరించాయి. తాజాగా పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్ ప్రాంతంలో ఉ గ్రవాద స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ మంగళవారం దాడులు చేసింది. సున్నీ మిలిటెంట్ గ్రూపు జైష్ అల్ అదిల్‌కు చెందిన రెండు ప్రధాన స్థావరాలపై డ్రోన్లు, క్షిపణులతో విరుచుకుపడింది. దీనిపై పాకిస్థాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇరాన్ తమ గగనతల ఉల్లంఘనకు పాల్పడిందని, దాడుల్లో ఇద్దరు చిన్నారులు మరణించారని పేర్కొన్నది. తమ దేశంలోని ఇరాన్ రాయబారిని కూడా బహిష్కరిస్తున్నట్టు బుధవారం వెల్లడించిన పాక్.. అలాగే ఆ దేశంలో ఉన్న తమ రాయబారిని కూడా వెనక్కు పిలిపించుకొన్నది. ఇరాన్ చర్యలకు తీవ్ర పరిణామాలు ఉంటాయని పాక్ విదేశాంగ శాఖ హెచ్చరించింది. ఇరాన్ దాడుల తర్వాత పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్‌తో సరిహద్దులు పంచుకొనే సిస్తాన్ ప్రావిన్స్‌లో ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్(ఐఆర్‌జీ)కి చెందిన సభ్యుడిని గుర్తుతెలియని వ్యక్తులు కాల్చిచంపడం సంచలనంగా మారింది. మరోవైపు శత్రువులను ఎదుర్కొనేందుకు తమ క్షిపణి శక్తిని వినియోగించుకోవడానికి ఎంత మాత్రం వెనుకాడబోమని ఇరాన్ రక్షణ శాఖ మంత్రి మహ్మద్ రేజా స్పష్టం చేశారు. హమాస్-ఇజ్రాయెల్ యుద్ధంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. హమాస్‌కు ఇరాన్, యెమెన్ హౌతీలు మద్దతుగా ఉంటున్నాయి. ఎర్రసముద్రంలో అమెరికా, మిత్రదేశాల వాణిజ్య నౌకలపై హౌతీలు వరుస దాడులకు పాల్పడుతున్నారు. హెచ్చరికలను పెడచెవిన పెట్టడంతో యెమెన్‌లోని హౌతీ సైనిక స్థావరాలపై గత వారం అమెరికా, బ్రిటన్ క్షిపణులతో దాడులు చేశాయి. దాడికి ప్రతిదాడి అన్నట్టుగా హౌతీలు తాజాగా సోమవారం యెమెన్ తీరంలోని గల్ఫ్



ఆఫ్ ఎడెన్‌లో అమెరికా నౌకపై యాంటీ షిప్ క్షిపణితో దాడి చేశారు. ఈ నేపథ్యంలో హౌతీలను మళ్లీ గ్లోబల్ టెర్రరిస్టు జాబితాలో చేరుస్తూ బైడెన్ సర్కార్ బుధవారం నిర్ణయం తీసుకొన్నదని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. పాక్‌పై దాడుల్లో భాగంగా ఇరాన్ తాజాగా టార్గెట్ చేసుకొన్న ఉగ్రవాద గ్రూపు 'జైష్ అల్ ఆదిల్'పై ప్రస్తుతం చర్చ నడుస్తున్నది. 2012లో స్థాపించబడిన ఈ సంస్థ 2013లో దాడి చేసి 14 మంది ఇరాన్ గార్డులను చంపడంతో వార్తల్లోకి వచ్చింది. పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తూ ఇరాన్‌లోని సిస్థాన్-బలూచిస్థాన్‌లో తన కార్యకలాపాలను నిర్వహిస్తున్నది. తన ఉనికిని చాటుకొనే ప్రయత్నంలో భాగంగా ఇరాన్ సరిహద్దుల్లో పోలీసులు, జవాన్లను లక్ష్యంగా చేసుకొని దాడులకు పాల్పడింది. వరుసగా పలు హింసాత్మక ఘటనలకు పాల్పడుతున్న క్రమంలో ఈ గ్రూపును ఇరాన్ తీవ్రంగా పరిగణించింది. ఈ క్రమంలో తాజాగా జైష్ అల్ ఆదిల్ స్థావరాలపై దాడులకు పాల్పడింది. ప్రస్తుతం పాక్ చెరలో ఉన్న భారత నౌకాదళ మాజీ అధికారి కుల్‌భూషణ్ జాదవ్‌ను ఈ గ్రూపే కిడ్నాప్ చేసి, పాక్ గూఢచర్య సంస్థకు విక్రయించిందని కూడా నిఘా వర్గాల సమాచారం హమాస్-ఇజ్రాయెల్ యుద్ధంలో ఇప్పటికే వేలాది మంది మరణించారు. ఈ యుద్ధం ఇప్పట్లో ముగిసే సంకేతాలు ఏవీ కనిపించడం లేదు.

# టీసీఎస్ కీలక నిర్ణయం.. 5 లక్షల మందికి ట్రైనింగ్!

2023 ప్రారంభం నుంచి టెక్ ఉద్యోగులు ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఈ ఏడాది (2024) ప్రారంభంలో కూడా కొన్ని దిగ్గజ కంపెనీలు తమ ఉద్యోగులను తొలగించగా.. టీసీఎస్ మాత్రం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) మీద ఏకంగా ఐదు లక్షల మంది సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిసింది. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు ఇక్కడ తెలుసుకుందాం. భారతీయ టెక్ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్.. పరిశ్రమలలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి ప్రారంభ దశలో ఉన్న ఐదు లక్షలమందికి ట్రైనింగ్ ఇవ్వడానికి సంకల్పించింది. రాబోయే రోజుల్లో కృత్రిమ మేధను ఉపయోగించుకోవాల్సి వస్తుందని, అప్పటికి అందులో శిక్షణ పొందిన ఉద్యోగుల అవసరం కంపెనీకి ఉంటుందని %ఙజూ% ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. వర్క్‌ఫోర్స్ ట్రైనింగ్ అండ్ స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్‌లు అనే రెండు కీలక రంగాలలో పెట్టుబడి పెట్టడం ద్వారా భవిష్యత్తు కోసం చురుకుగా సిద్ధమవుతోందని కంపెనీ %ూూ×.జశ్రీశీబఎ% యూనిట్ హెడ్ శివ గణేశన్ తెలిపారు. ఏఐ మీద శిక్షణ ఇవ్వడానికి కంపెనీ అత్యధునిక సాంకేతికతలను ఉపయోగించనున్నట్లు సమాచారం. అయితే ట్రైనింగ్ ఎప్పటి నుంచి ప్రారంభించనుంది, ఎప్పటికి పూర్తి చేయనుందనే విషయాలను వెల్లడించలేదు. కానీ గతంలో టీసీఎస్ కంపెనీ 150,000




మందికి ఏఐలో శిక్షణ ఇవ్వడానికి ఏడు నెలల సమయం తీసుకుంది. దీన్ని బట్టి చూస్తే రాబోయే రోజులో ఐదు లక్షల మందికి ఎన్ని రోజుల్లో శిక్షణ ఇస్తుందనేది అంచనా వేసుకోవచ్చు. ఏఐ టెక్నాలజీ ద్వారా ఉ ద్యోగాలు పోతాయని చాలా కంపెనీల సీఈఓలు గతంలో వెల్లడించారు, కానీ ఈ టెక్నాలజీని సరిగ్గా ఉపయోగించుకోవడానికి మానవ ప్రమేయం అవసరమని, తద్వారా కొత్త ఉద్యోగాలు పుట్టుకొస్తాయని కొందరు భావించారు. ప్రస్తుతం ఆ భావనే నిజమవుతోంది. పరిస్థితులు చూస్తుంటే రానున్న రోజుల్లో మరిన్ని టెక్ కంపెనీలు ఈ ఏఐపైన ఉద్యోగులకు ట్రైనింగ్ ఇచ్చే అవకాశాలు ఉన్నట్లు స్పష్టమవుతోంది.

# అయోధ్యపై బ్యాంకుల ఫోకస్.. సేవల విస్తరణకు క్యూ

రామ మందిరం ప్రారంభోత్సవ నేపథ్యంలో బ్యాంకుల వ్యాపార కార్యకలా పాలు ఊపందుకున్నాయి. దీంతో వాణిజ్య బ్యాంకులు తమ కార్యకలాపా లను విస్తరించాలని చూస్తున్నాయి. హెచ్‌డీఎఫ్‌సీ నుంచి కర్ణాటక బ్యాంకు వరకు దాదాపు అన్ని బ్యాంకులు తమ శాఖల్ని పెంచాలని నిర్ణయిం చాయి. దేశంలో అతిపెద్ద ప్రైవేటు రంగ బ్యాంక్ అయిన హెచ్‌డీఎఫ్‌సీకి ఇప్పటికే అయోధ్యలో మూడు బ్రాంచ్‌లు ఉన్నాయి. మార్చి చివరికి మరో కొత్త బ్రాంచిని తెరవాలని చూస్తోంది. గత వారంలోనే కర్ణాటక బ్యాంక్ తన 915 శాఖను అయోధ్యలో ప్రారంభించింది. ఇక యాక్సిస్ బ్యాంక్ మొబైల్ ఏటీఎంలను తీసుకురావడం ద్వారా ఏటీఎంల సంఖ్యను పెంచుతున్నట్లు తెలిపింది. వ్యాపార అవకాశాల దృష్ట్యా కొత్త బ్రాంచిని తెరిచే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు జమ్ము అండ్ కశ్మీర్ బ్యాంక్ తెలిపింది. 2019 నవంబరులో సుప్రీంకోర్టు తీర్పుతో రామమందిర నిర్మాణం ప్రారంభమైంది. జనవరి 22న విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం జరగనుంది. తీర్పు వెలువడినప్పటి నుంచి అయోధ్యలో వ్యాపార కార్యకలాపాలు జోరందుకున్నాయి. గత నెలలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించారు. సరయూ నదీ తీరం పర్యాటక ప్రదేశంగా రూపుదిద్దుకుంది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**